సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 6, నవంబర్ 2024 8 పేజీలు

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

వైరా మండల కేంద్రంలో పూర్వ శివాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో శ్రీ సాయి మందిరంలో నాగుల చవితి వేడుకను మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక్ శుద్ధ చతుర్దిని నాగుల చవితి పండుగ అంటారు.



2లో




# హద్దులు దాటుతున్న ఆర్ఎంపీలపై చర్యలేవి?

- చేష్టలుడిగి చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- లోపాయికారీ ఒప్పందం ఏమైనా జరిగిందా?
- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- సంపాదనే ధ్యేయంగా కొందరు ఆర్ఎంపీలు వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైనంపై పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ స్పందించాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారని చర్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆర్ఎంపీల వైద్యం వికటించి ప్రాణాలు పోతున్నా చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తూ తాత్సర్యం చేయడంలో ఆంతర్యమేమిటోనని చర్చించుకుంటున్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేయడానికి భయపడుతున్నారా లేక హద్దులు దాటి వైద్యం చేస్తున్న వారితో లోపాయికారి ఒప్పందం ఏమైనా జరిగిందా అని అనుకుంటున్నారు. సోమవారం సూర్య దినపత్రికలో వచ్చిన "సూది మందులు గుచ్చేస్తున్నారు బాబోయ్" అనే కథనం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. "కొందరు" ఆర్ఎంపీలు తమ హద్దులను దాటి వచ్చీరాని వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో ఆడుకోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు.

వివరాలు 2లో..





# అధికార లాంఛనాలతో జవాన్ అంతిమ వీడ్కోలు

- మృతదేహంపై జాతీయ జెండా కప్పిన జవాన్లు
- పెద్దఎత్తున తరలివచ్చిన జనం

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- ఏనుగుల దాడిలో అస్సాం రాష్ట్రంలోని ఆర్మీ క్యాంపు పరిసరాల్లో మృతి చెందిన జవాన్ కొంగా సాయి చందర్ రావు అంతి వీడ్కోలు అధికార లాంఛనాలతో మంగళవారం భద్రాచలంలో జరిగింది. మృతదేహాన్ని అస్సాం నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్కు తరలించిన ఆర్మీ అధికారులు అక్కడ్నుంచి అంబులెన్స్లో స్వగ్రామమైన భద్రాచలంకు తీసుకొచ్చారు. తొలుత అస్సాంలో మృతదేహానికి నివాళ్లు అర్పించిన ఆర్మీ సిబ్బంది లాంఛనంగా విమానం వరకు వీడ్కోలు పలికారు. అనంతరం హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో వద్ద సైతం ఆర్మీ సిబ్బంది మృతదేహానికి నివాళ్లుర్పించి పుష్పాంజలి ఘటించారు.

2వ పేజీలో...

## చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



2లో

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- వానకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఆదేశించారు.

2వ పేజీలో...



# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు





మొదటి పేజీ తరువాయి

కొందరు శ్రావణ శుద్ధ చతుర్థి నాడు జరుపుకుంటారు నాగుల చవితి నాడు నాగేంద్రుని శివ భావంతో అర్చిస్తే సర్వ రోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని నమ్మకం నాగుల చవితి నాడు భక్తులు పొద్దున్నే స్నానమాచరించి శుభ్రమైన దుస్తులు ధరించి గుడికి వెళ్లి పుట్టలో ఆవు పాలు పోసి నాగ పూజను చేసి చలిమిడి చిమ్మిరి నువ్వులతో నివేదన చేశారు కోరిన కోరిక నెరవేరాలని పూజించారు ఉదయం నుండి సాయంత్రం వరకు వివాహిత స్త్రీలు ఉపవాసం ఉన్నారు సర్వదేవతలును ఆరాధిస్తూ పసుపు కుంకుమ పూలు పండ్లు నైవేద్యం వంటివి నాగదేవతకు సమర్పించారు నాగదేవతను దర్శించుకుని పుట్టలో పాలు పోశారు సర్వదేవతలకు పండ్లు పూలు కుంకుమ సమర్పించి ధూపదీప నైవేద్యలు నిర్వహించారు అనంతరం పిల్లలకు చెవి పోగులు కుట్టించారు మహిళలు తమ కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ పుట్ట చుట్టూ రక్షా సూత్రం కట్టారు అనంతరం మహిళలు శివాలయంలో శివుని దర్శించుకుని అభిషేకంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారికి పాత్రులయ్యారు

# హద్దులు దాటుతున్న ఆర్ఎంపీలపై చర్యలేవి?

మొదటి పేజీ తరువాయి

కొందరు ఆర్ఎంపీలు ప్రజా వైద్యులు గా పేరొంది మన్ననలు పొందుతుంటే మరికొందరు ధనార్జనే ధ్యేయంగా రోగుల పాలిట రక్తం పీల్చే జలగలుగా తయారయ్యారని, ప్రథమ చికిత్స అందించి పెద్దాసుపత్రికి పంపవలసిన రోగులను తమకు తోచిన వైద్యం చేసి మృత్యు గవాక్షాల్లో నిలబెడుతున్నారని అనుకుంటున్నారు. సిఆర్ కాలనీలో యువతి మృతి చెందిన విషయంలో పలు కొత్త అంశాలు తెరమీదకు వస్తున్నాయి. యువతికి ముందుగా మండల కేంద్రంలోని సిమాంక్ సెంటర్లో చికిత్స పొందిన అనంతరం రఘు థియేటర్ రోడ్ లోని ఆర్ఎంపీ దగ్గర మూడు రోజులు వైద్యం చేయించుకుని అప్పటికీ అనారోగ్యం తగ్గకపోవడంతో ఆయిల్ బంక్ ఏరియాలోని ఆర్ఎంపీ వద్దకు వెళ్ళారని అక్కడ సమాచారం. అనారోగ్యం ముదిరే వరకూ తమవద్దనే ఉంచి వైద్యం చేసి రోగం ముదిరాక చేతులెత్తేసి పెద్దాసుపత్రికి వెళ్ళమనడం ఎంత వరకూ సబబని, ముందుగానే చెబితే ప్రాణాన్ని కాపాడుకునేందుకు అవకాశం ఉండేదని స్థానికులు అంటున్నారు. కొందరు ఆర్ఎంపీలు పట్టణాలలోని కార్పొరేట్ ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకుని కమీషన్ పద్ధతిన వారానికి ఒకసారి తమ ప్రాంతంలో అనారోగ్యంతో ఉన్న వారిని ప్రత్యేక వాహనంలో ఆయా ఆసుపత్రులకు తరలిస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారంలో కొయ్యూరుకు చెందిన వ్యక్తి ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూతవేటు దూరంలోనే ప్రధాన రహదారికి పక్కనే అర్హత లేకుండా రోగులకు ఇంజెక్షన్లు చేస్తూ, సెలైన్ బాటిళ్లు పెడుతున్నప్పటికీ వైద్యాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

## దోపిడీ సాగుతుంది ఇలా..

ఆర్ఎంపీలు తమ వద్దకు వచ్చే జ్వరపీడితులకు అవసరం ఉన్నా లేకున్నా సెలైన్ బాటిల్ పెట్టడం పరిపాటిగా మార్చుకున్నారు. ఒక్క సెలైన్ పెడితే రూ 350 నుండి రూ 500 వరకూ పేషెంట్ల దగ్గర తీసుకుంటున్నారు. అయితే దోపిడీ కథంతా ఇక్కడే ఉంది. వారు పెట్టే సెలైన్ బాటిళ్ల ఖరీదు ఆర్ఎల్ రూ 63ల 20 పైసలు, డిఎన్ఎస్ రూ 42 ల 80 పైసలు, ఎన్ఎస్ రూ 39 ల 5 పైసలు వీటికి తోడు ఐవి సెట్ రూ 110 లు, బలానికి అంటూ ఇచ్చే ఇంజెక్షన్ రూ 20లు. వీటిని ఆర్ఎంపీలకు హోల్ సేల్ రేట్లకే మెడికల్ షాపుల వారు ఇస్తున్నారు. అంతా కలిపి రూ 100 నుండి రూ 150 లు అవుతుంటే రోగుల వద్ద రూ 500 లు వసూలు చేయడం చెయ్యడం వారి దోపిడికి నిదర్శనమని చెప్పాలి. గతంలో మందులను స్థానికంగా ఉన్న మెడికల్ షాపుల వద్ద కొనుగోలు చేసి గ్రామాల్లో వైద్యం చేసిన కొందరు ఆర్ఎంపీలు హోల్ సేల్ ధరల సులువు తెలుసుకుని సొంతంగా మెడికల్ షాపులను, రక్త పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి మెడికల్ మాఫియా కొనసాగిస్తున్నారనేది బహిరంగ రహస్యమే అయినప్పటికీ చర్యలు శూన్యమనే చెప్పాలి. ఇకపోతే ప్రస్తుత తరుణంలో ఆర్ఎంపీలు పెద్ద మొత్తంలో ప్రజలను ఎలా దోచుకోవాలనే ఆలోచనలో మునిగిపోయినట్లు వినికిడి.కొత్త దందాను ఎంచుకున్న స్థానిక ఆర్ఎంపీలు సుదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎంబీబీఎస్ డాక్టర్లకు ఎరవేసి వారికి డబ్బు ఆశచూపి వారి పేరిట లైసెన్స్ పొంది దాన్నే బూచిగా చూపిస్తూ ఎంబిబిఎస్ డాక్టర్ల పేరిట బోర్డులు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఆర్ఎంపీలే అర్హతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే కాక అందినకాడికి గుంజుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి హద్దులు దాటి వైద్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అధికార లాంఛనాలతో జవాన్ అంతిమ వీడ్కోలు

మొదటి పేజీ తరువాయి



సాయిచందర్ మృతదేహం భద్రాచలం చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు, బంధుమిత్రులు తండోపతండాలుగా తరలివచ్చి సంతాపం ప్రకటించారు. అస్సాం, హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాల నుండి కూడా వివిధ హోదాల్లో విధులు నిర్వహించే ఆర్మీ జవాన్లు భద్రాచలం చేరుకుని ఆర్మీ వస్త్రధారణతో అంతి వందన సమర్పించి మృత దేహంపై జాతీయ జెండాను కప్పారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న సిఎస్ఐ చర్చ్ బరియల్ గ్రౌండ్ క్రైస్తవ సాంప్రదాయ పద్ధతుల్లో ఖననం చేశారు. ఈ సందర్భంగా ఇంటి నుండి బస్టాండ్ బరియల్ గ్రౌండ్ వరకు అంతియాత్ర ఘనంగా సాగింది. మృతదేహాన్ని ఖననం చేసే క్రమంలో అప్పటికే కప్పి ఉంచిన జాతీయ జెండాను గౌరవంగా తొలగించిన జవాన్లు సాయి చందర్ రావు భార్యకు దానిని అప్పగించారు. ఆమె జెండాను అందుకుని గుండెలకు హత్తుకుని రోదిస్తున్న తీరును చూసిన కుటుంబీకులు, బంధుమిత్రులు, స్థానికులు బోరున విలపించారు. దేశరక్షణ సేవలో ఉన్న చందర్ రావు తన కుటుంబానికి జాతీయ జెండాను అందించి వెళ్లిపోయారని కన్నీరు మున్నీరయ్యారు. విధుల్లో నిబద్ధత గల జవాన్ గా పేరున్న అతను అందరితో కలివిడిగా, స్నేహ పూర్వకంగా మెలిగే వాడని, మానవసంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే జవాన్ చిన్న వయస్సులోనే కాలం చేయడం బాధాకరమని, ఆ కుటుంబానికి తీరనిలోటని అస్సాం ఆర్మీ క్యాంపు నుండి వచ్చిన జవాన్ రెహమాన్ తో పాటు పలువురు జవాన్లు అన్నారు. అతనితో ఉన్న సాన్నిహిత్య సంబంధంతో అస్సాం నుండి కూడా ఆర్మీ కుటుంబాలు తరలివచ్చాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉంది. జావాన్ మృతి వార్త తెలుసుకున్న భద్రాచలం సీఐ సంజీవరావుతో పాటు ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించి అంతిమ వీడ్కోలులో పాల్గొన్నారు.

# చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గత నెల 30వ తారీఖున మండల కేంద్రంలోని మణికంఠ జ్యువెలరీ షాపు నందు జరిగిన దొంగతనం కేస్ లో నలుగురు నిందితులలో మంగళవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి తెలిపారు.మంగళవారం గుండాల పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గల విజయవాడ పట్టణానికి చెందిన మలపొలు శివ నాగ మహేష్, బొమ్మిడి సాయి కుమార్, కాకినాడ శ్రీనివాసచారి లను మంగళవారం గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని వీరిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. వీరు నేరానికి ఉపయోగించిన ఆటో నీ స్వాదీనం చేసుకున్నామని పరారీలో ఉన్న నేరస్తుడిని కూడా త్వరలోనే పట్టుకొని కోర్టు ముందు హాజరు పరుస్తామన్నారు. మండలం లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడితే పోలీసు వారికి వెంటనే తెలియజేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ వీధులలో సి సి కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని,నేరాలను చేదించటం లో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ఈ కేస్‌ను వారం రోజుల్లోపు ఛేదించిన గుండాల సీఐ రవీందర్, యస్ఐ రాజమౌళి, సిబ్బందినీ ఇల్లందు డియస్ పి చంద్రభాను అభినందించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది మంగయ్య, రామ్ కి, వెంకటేశ్వర్లు, పూర్ణ, శంకర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

మొదటి పేజీ తరువాయి



మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డిఆర్డిఏ, తూనికలు కొలతలు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ వానకాల సీజన్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చివరిగింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో డబ్బులు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు తీసుకుంటున్న చర్యలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను, వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని అధికారులకు సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. .ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,95,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనాతో 165 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు నిర్ణయించినట్లు చెప్పారు. ఎవరు ఎటువంటి ఒత్తిడి తెచ్చినా నాణ్యతలేని ధాన్యం కొనుగోలు చేయవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్‌లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గ్రైన్ కాలిపర్స్, టార్పాలిన్, తేమయంత్రాలు, వేయింగ్ యంత్రాలు, గన్ని బ్యాగులు తదితర సామాగ్రి అన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ రైతులకు సమాచారం అందించాలన్నారు. క్రాఫ్ట్ బుకింగ్ ప్రకారం సన్న ఒడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లో తాలు కట్ చేయడానికి వీలు లేదని నాణ్యతను కొనుగోలు కేంద్రాల వద్దే పరిశీలించి పంపాలని సూచించారు. అనంతరం వానాకాలం సీజన్ ధాన్యం మద్దతు ధరకు సంబంధించిన గోడపత్రికను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాధ్ బాబు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిసిసి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు సహకార సంఘాల ధ్యేయం






ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తమ సొసైటీగా గుంపెన..

ఖమ్మం సెంట్రల్ బ్యాంక్ సీఈవో నుండి అవార్డు అందుకున్న సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** సన్నచిన్నకారు రైతులను ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం సహకార సంఘాలు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తుంది. 1923 లో సహకార సంఘాలను నాటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటు చేసి రైతుల పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు పాలు కాకుండా రుణాలు అందించి ఆర్థిక బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశం. మండల పరిధిలోని గుంపెన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( గుంపెన) కి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తమ సొసైటీగా ఎంపికైంది. మంగళవారం సెంట్రల్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వసంతరావు గుంపెన సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావుకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను ఖమ్మం కార్యాలయంలో అందజేశారు. గుంపెన సొసైటీ ని సీఈఓ అభినందించి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న సొసైటీలు గుంపెన సొసైటీని ఆదర్శంగా తీసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా గుంపెన సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గుంపెన ఉత్తమ సొసైటీగా ఎంపిక అయ్యిందంటే సొసైటీ పాలకవర్గం, సిబ్బంది, రైతుల సహాయ సహకారాలే అని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుంపెన సొసైటీకి ఉత్తమ సొసైటీగా ప్రశంసా పత్రం షీల్డ్ వచ్చిందంటే ముఖ్యకారకుడు సొసైటీ అధ్యక్షులు అని, ఆయన నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ రుణాలు తోపాటు విత్తనాలు ఎరువులు అందించడంలో కృషి చేశారని ఆయనను పలువురు రైతులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిమను ప్రతిష్ట చేసిన ఎమ్మెల్యే కుటుంబీకులు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నాగుల చవితి పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకొని పుట్టలో పాలు పోసి నాగదేవతకు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని నాగుల చవితి సందర్భంగా వైభవంగా ఆలయ సిబ్బంది అలంకరించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. నాగుల చవితిని పురస్కరించుకొని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సతీమణి వరలక్ష్మి కుటుంబీకులతో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిమను ప్రతిష్ట చేసి పంచామృత అభిషేకం, శాంతి హోమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.

# నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సిపిఐ నాయకులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – పాల్వంచ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె. సుజాత గారిని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ కాంగ్రెస్, సిపిఐ నాయకులు కలసి అభినందించారు మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ని శాలువా బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్డీఎం కోఆర్డినేటర్ బత్తి కిషోర్ ,కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణరావు , బాలినేని నాగేశ్వరరావు, చింత నాగరాజు, వై వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ పాషా, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, వాసు మల్ల సుందర్రావు ,శనగ రామచందర్ రావు, మస్నా శ్రీనివాస్, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్ ,ఉండేటి శాంతి వర్ధన్, శ్రీలతారెడ్డి ,అరుణ రెడ్డి, వేమ రాంబాబు, పాకలపాటి రోశయ్య చౌదరి, సందు ప్రభాకర్, చెరుకుపల్లి సూర్య కిరణ్, గంధం నరసింహారావు, సోముల గూడెం నాగేశ్వరరావు, ఎస్.కె భాషా, ప్రశాంత్ కాలనీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కుల గణన సర్వేలో అందరూ పాల్గొనాలి



**పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) –** కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 వ తారీకు నుండి చేపట్టే కులగణన సర్వే లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పిలుపునిచ్చారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు రూపుమాపాలని, రానున్న రోజుల్లో చట్ట సభల్లో జనాబా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా చేపట్టే ఈ సర్వేలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, దీనికి పట్టణ, మండల కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బంది కి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది అయితా గంగాధర్, బట్టు మురళి నాయక్, ఎల్‌డిఎం కోర్డినేటర్ బద్ది కిషోర్,రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, పట్టణ ఓబీసీ అధ్యక్షులు బివన్ చారి, ఎస్ టి నాయకులు రాము నాయక్, మైనారిటీ నాయకులు చాంద్, ఇమ్మానుయేల్, సాంబయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ షేక్ షఫీ పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ







**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య ల సంస్కరణల సందర్భంగా ఇల్లందు పట్టణంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో కాంపాటి పృథ్వి అధ్యక్షతన జరిగిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నీలం రామచంద్రయ్యల సంస్కరణ సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు వేలాదిమంది విద్యార్థులతో జగదాంబ సెంటర్ నుండి పాత బస్టాండ్, బుగ్గ వాగు మీదుగా సభ ప్రాంగణమైన సాహితి డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి. ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి ,విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ ,పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం స్థాపన కోసం పోరాడుతూ అమరులైన వీరుల ప్రాణత్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. విప్లవకారులు మరణించినప్పటికీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటాల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని తెలిపారు. 78 సంవత్సరాల భారత పార్లమెంటరీ పాలన ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయిందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, అరికట్టలేక పోయారని, ప్రజలకు కనీసం అంతరాలు లేని ఉచిత విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పుతూ దళిత ,గిరిజన ,బడుగు, బలహీన పేద వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల మాటేమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మడి అనురాధ, పి ఓ డబ్ల్యు మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, పి.వై.ఎల్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, ఎ.ఐ.పి.కె.ఎస్. జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న పిడిఎస్‌యు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గొని ప్రసంగించారు. పి.డి.ఎస్.యు.జిల్లా నాయకులు బానోత్ నరేందర్, మునిగేల శివ, పార్థసారథి, ఎనగంటి వంశీ, గంగాధర గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నాగుల చవితి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం మహిళలు పెద్ద ఎత్తున కన్నుల పండుగగా నాగుల చవితి జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా వేకువజామున నాగుల పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు, గుడ్లు, పూలు, పండ్లు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున నాగుల పుట్టలో పాలు పోసి పూజలు చేస్తే వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరి సంపదలు కలుగుతాయని, వారి మాంగళ్య బలం సమృద్ధిగా ఉంటుందన్నారు.

## అమరవీరుల వర్ధంతి బహిరంగసభను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 8న కాచనపల్లిలో అమరవీరుల వర్ధంతి బహిరంగ సభ నిర్వహించబడునని, సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి . ప్రసాద్ లు మంగళవారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల ప్రజా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ చింతా లక్ష్మి,బేతంపూడి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరుశురాములు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు ,నంబూరి సీతారామారావు సతీమణి పిఒడబ్ల్యు నాయకురాలు సునేన, 80 సంవత్సరాల సీనియర్ గిరిజన నాయకుడు కోటన్న లను, పట్టుకొని చిత్రహింసల పాలు చేసి, కాల్చి చంపేసి పోలీసులు ఎన్ కౌంటర్ కథ అల్లారని అన్నారు. ఈనెల 8న కాచనపల్లిలో కాచనపల్లి అమరవీరుల బహిరంగ సభకు మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పెట్రాంచలక ,తుమ్మల చలక,బేతంపూడి గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు గుగులోతు రామచందర్, గుగులోతు చంద్య, ఆంగోత్ బాలు, చింతా లాలమ్మ, ఈసం రమేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు





నాగ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – నాగుల చవితిని పునస్కరించుకొని చంద్రుగొండ మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న నాగులపుట్టకు, మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఉన్న పుట్టలో నాగదేవతలకు మహిళలు గుడ్లు, పాలు, పోసి ప్రత్యేక పూజలు చేశారు.నాగులచవితి అంటే నాగదేవతలకు ఆరాధించే పండుగ కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగవ రోజు అంటే చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు.. నాగదేవతలకు పూజలు చేయడం ద్వారా దోషాలు తొలగి అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## ఇందిరమ్మ కమిటీలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను ఇందిరమ్మ కమిటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇవ్వాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇస్తున్న ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు నిర్ణయించడం ఏంటని ప్రశ్నించారు.నిధులు రాష్ట్ర బడ్జెట్ నుంచి ఇస్తున్నారా లేదా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఈ ఇందిరమ్మ కమిటీల ద్వారా అందరికీ లబ్ది చేకూరాదని. కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారికే లబ్ది చేకూరే అవకాశం ఉందని. ప్రజల్లో కూడా అదే అపోహ ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చేతనే సర్వే చేపట్టి కులం మతం భేదం లేకుండా అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అడ హక్ కమిటీ సభ్యునిగా ముద్రగడ వంశీ ఎంపిక



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో టిడిపి పార్టీ బలోపేతం కోసం పార్లమెంట్ పూర్తిస్థాయి అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేసి అందులోఇల్లందు నుండి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీని అడ్ హాక్ కమిటీ మెంబర్‌గా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ పొలిట్ బ్యూరో జాతీయ ప్రధాన కార్యదర్శి కొండపల్లి రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 సంవత్సరానికి గాను పార్టీ బలోపేతం కోసం సభ్యత నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందుగ్గాను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పూర్తిస్థాయి అడ్ హాక్ కమిటీ నియమిస్తున్నట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఇల్లందు నియోజకవంలో అందరి సహకారంతో అత్యధిక సభ్యత్వాలు చేస్తామని, తెలుగుదేశం పార్టీలో వంద రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకున్న సభ్యులకి రూ 5లక్షల ఇన్సూరెన్స్ ఇస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల్ని,తమ ఊరి వారిని పార్టీలో సభ్యులుగా చేర్పి తమ బాధ్యతలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు నారా చంద్రబాబునాయుడు, బక్కని నరసింహులు, కొండపల్లి రామచంద్ర రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముద్రగడ వంశీ ఎన్నికైనా సందర్భంగా పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాలమూరి బాలకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాంధావత్ రమేష్ బాబు,కారు నర్సన్న, శ్యామ్ తీవరి, గోపాలకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం : నిమ్మల రాంబాబు





పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని బంద్రుగొండ గ్రామంలో అమరవీరుల వారోత్సవాల సభ మంగళవారం నిర్వహించారు.బంద్రుగొండ గ్రామ శాఖ కార్యదర్శి కంటే వీరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ భూమి ,భుక్తి ,ఈ దేశ విముక్తికై వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎందరు మారినా ... పేద ప్రజల బతుకులు మారడం లేదని. ధనికులు ఇంకా పెద్ద ధనికులు గా ఎదుగుతున్నారని 50 కోట్ల కు పైగా పేదలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దోపిడీ పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని, ఈ దోపిడీ బూర్జువా వర్గాల ను కూల్చివేసి పేదోళ్ళ రాజ్యాన్ని స్థాపించేందుకు ఎందరో వీరులు పోరాడి రాజ్యహింస లో, పోలీసుల భూటకపు ఎన్ కౌంటర్ లో, భూస్వాముల గుండాల దాడుల్లో వీరమరణం పొందారన్నారు.ఆ వీరుల ఆశయ సాధనకై నేటి యువత విప్లవ రాజకీయాల్లోకి వచ్చి సమ సమాజ స్థాపన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు.ఈ సభ లో ప్రగతి శీల యువజన సంఘం మండల నాయకులు కంటే గోవర్ధన్, గ్రామ శాఖ సభ్యులు వెంపటి జనార్ధన్, కంటే ప్రభాకర్, బాబు, వెంకటప్పయ్య, యన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు గురి చేస్తున్న విలేఖరిపై చర్యలు తీసుకోవాలి : కూలీలు డిమాండ్



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రోజువారి కూలీలుగా పని చేస్తున్న మండల కేంద్రానికి చెందిన వ్యక్తులను ఒక ప్రముఖ పత్రికలో పనిచేస్తున్న (సూర్య కాదు) విలేఖరి బెదిరింపులకు పాల్పడుతున్నాడని మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పామ్ ఆయిల్ కూలీలు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో రోజు వారి కూలీలుగా పని చేస్తున్న వారిని తమ బంధువులను ముఠాలో చేర్పించుకోవాలని కూలీలపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. తను సూచించిన తన వ్యక్తులను ముఠాలో చేర్పించుకోకపోతే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అధికారులతో మాట్లాడి అందరినీ తొలగించేలా చేస్తానని విలేఖరి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ పని పైనే జీవన ఆధారంగా చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నామని ఈ క్రమంలోనే మీడియా ద్వారా అధికారులకు తెలియపరుస్తున్నామని అన్నారు. కూలీలపై బెదిరింపులకు పాల్పడుతున్న విలేకరిపై చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు.

## బాల కార్మికులకు విముక్తి కలిగించాలి







జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– వస్త్ర దుకాణాలు, మార్కెట్స్, హొటల్స్, ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులలో బాల కార్మికులు పనిచేస్తున్నారని వారిని ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" క్యాంపెన్‌లో భాగంగ మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న వస్త్ర దుకాణాలు, లాడ్జిను, శాస్త్రి రోడ్‌లో ఉన్న మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి హమాలీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ బడి ఈడు పిల్లల ను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని,14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మిక నిర్మూలనకు సంబంధించి తల్లిదండ్రులలో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా న్యాయమూర్తి అన్నారు.ఈ తనికిలో పాల్వంచ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నాగరాజు, ఇల్లందు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శాస్త్రి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## –తహశీల్దార్ జె.మానిక్ రావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర సర్వే ను పకడ్బ ందీగా నిర్వహించాలని నేలకొండపల్లి తహశీల్దార్ జె.మానిక్ రావు సూచిం చారు.మండలంలోని ఇంటింటి స్టిక్కరింగ్ కార్యక్రమంను మంగళవారం పరిశీలించారు.మండలం లోని పలు గ్రామాలలో ఎంపీడీఓ యం.యర్రయ్య తో కలిసి పర్య వేక్షించారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ...మండలం లోని సర్వే ను విజ యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిష్పక్షపాతంగా సర్వే ఉండాలని అన్నారు. వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం నుంచి సర్వే ప్రారంభించాలని సూచిం చారు.సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ.మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మదుసూదన్రావు. బుద్ధారం ఎన్యుమరేటర్ ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో రాష్ట్రంలోని డిపోలకు ఆదర్శంగా నిలిచింది

## – ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి డిపో రాష్ట్రంలోని అన్ని డిపోలకు ఆదర్శంగా ఉందని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రాం అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోలో జరిగిన ఉత్తమ డిపో సన్మాన కార్యక్ర మము లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిబద్ధత క్రమశిక్షణతోనే ఉత్తమ డిపో సాధి ంచడం సాధ్యమైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నిబద్ధత ప్రకారం పని చేసుకుంటూ వెళితే ఎలాంటి విజయాలైన సాధించవ చ్చునని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటి ఉత్తమ డిపో అవార్డు సత్తుపల్లి డిపోకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ఉత్తమ డిపో అవార్డు అందుకోవడం సామాన్యమైన విషయం కాదని దీనికి ఎంతో కృషి పట్టుదల అవసరమని అందుకు సత్తుపల్లి డిపో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధతో ఉత్తమ డిపో అవార్డు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి డిపోకు వచ్చిన 3 లక్షల క్యాష్ అవార్డుతో ఉద్యోగులందరికీ బహుమతులను అంద జేశారు. రెండు పర్యాయాలు ఉత్తమ డిపో



అవార్డు సాధించడానికి కృషి చేసిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ని సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. డిప్యూటీ ఆర్ ఎం ఓ పవిత్ర మాట్లాడుతూ ఉద్యోగుల కృషి ఆనిర్వచనీయమని, వారి ఉత్తమ సేవల వలనే ఉత్తమ డిపో అవార్డు సాధ్యమైనదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సరి రాం తో పాటు , డిప్యూటీ ఆర్ ఎం ఓ పవిత్ర, డిప్యూటీ ఆర్ ఎం మెకానిక్ భవాని ప్రసాద్, మధిర ఖమ్మం కొత్తగూడెం మణుగూరు డిపో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "మంకెన రాణి కి"ఆర్థిక సహాయం అందజేత

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



వైరా మున్సిపాలిటీ పరిధి లోని 1వ వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కు మార్తె మంకెన రాణి క్యా న్సర్ తో బాధపడుతుంది నిరుపేద కుటుంబం కావ డం వలన వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసివైద్యం ఖర్చుల నిమిత్తం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొర్రా ఉమాదేవి 20,000 మరియు ఇటీవల ప్రమాదంలో గాయప డ్డబత్తుల నరసింహారావు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసినారులి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు దార్న రాజశేఖర్, కుతాటి వాసు, దుగ్గిరాల ఎలీషా, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల బాబు, వసంత సుధాకర్, దుగ్గిరాల లాజర్, భూనాద్రి నవీన్, దుగ్గిరాల మహేష్, కుతాటి భూ షణం,మంకెన శరన్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

**–తెలంగాణ రైతు సంఘం జిల్లా కలెక్టర్‌కి వినతి,సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**–తేమ శాతం నిబంధనలు సిసిఐ సడలించి పత్తి కొనుగోలు చేయాలి తెలంగాణ రైతు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దృష్టి కి పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో ప్రధానమైన వాణిజ్య పంట పత్తి ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు, తెగుళ్లుమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు జరగటం లేదు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన ఇప్పటివరకు కొనుగోలు నామా మాత్రం గా జరుగ ఁతున్న పరిస్థితి ఉం దని వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు వేగ వంతం చేయాలని కోరారు .జిల్లా అది ,కారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని కోరారు , సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి సంపూర్ణంగా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ఏర్పాటు చేసిన 9 కొనుగోలు కేంద్రాలు స్వయంగా పరిశీలించి పత్తి కొనుగోలు వేగవంతం చేయు టకు ఈ రోజు నుండి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, బాబు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు మీరైనా స్పందించండి

**–పాలకులారా ఇదేమి విచారణ**

**–ఆర్థిక బంధంతో ఆరోపణలు మాయం**

**–కొంతమంది అధికారుల తీరుతో అబాసుపాలవుతున్న ప్రభుత్వం**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**

నిజాం పాలనను మరిపించేలా నిరంకుశ పాలన సాగిస్తున్నాడని ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రజా పాలన సాగిస్తాం అని చెప్పుకుంటున్న ప్రభుత్వానికి కొంతమంది అధికారుల వ్యవహార శైలితో అతి కొద్ది సమయంలోనే వ్యతిరేకతను కూడగట్టుకుంటుంది.దానికి ఉదాహరణ గత పాలకుల సమయం నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న కుర్నవల్లి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘంపై విచారణ అని రైతులంటు న్నారు.సొసైటీలో గత పాలకుల సమయంలో అవినీతి,అక్రమాలు జరిగా యని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన గత పాలకుల అండదండలతో అధికారులు పెద్దగా పట్టించుకోకపోయేసరికి, అవకాశం కోసం ఎదురు చూసిన రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం,తుమ్మల నాగేశ్వరరావు గారు వ్యవసాయ శాఖకు మంత్రి కావడంతో తమకు న్యాయం జరుగుతుంది అని రైతన్నలు సంబరపడ్డారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని అధికారుల తీరు మారలేదని, అక్రమార్కులకు అండగా అధికారులే నిలుస్తున్నారని రైతులు వాపోతున్నారు. డిసిఒ ఆదేశాలతో గత సోమవారం ప్రాథమిక సహకార సంఘంలో అధికారులు విచారణ చేపట్టారు.విచారణకు హాజరైన రైతులు తెలిపిన వివరాల ప్రకారం సొసైటీలో తనకు జరిగిన అన్యాయాన్ని విచారణ అధికారి దృష్టికి తీసుకెళ్దామని ఎంతో ఆశగా వెళ్లేసరికి,సొసైటీ సిబ్బంది తానకు అనుకూలంగా ఏర్పాటు చేసుకున్న అనుచరులు వెంటనే లోపలికి పిలిచాడని,దీంతో సుమారు 20 మంది అనుచరులు లోపలికి ప్రవేశించి, తన ప్రక్కనే నుంచున్నారని,అంతే కాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిని ఎదురుగానే ఉంచి విచారణ మొదలు పెట్టగానే తన తన ఆశలు అడియాశలై సమస్యను విచారణ అధికారి దృష్టి తీసుకెళ్లానని తెలిపారు. దీంతో విచారణ కాస్త అధికారులకు ఫలహారం, రైతులకు పరిహాసంగా మారిందని వారన్నారు.

**అంతు చిక్కని ప్రశ్నలు ఎన్నో**

కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంపై,సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంపై వస్తున్న ఆరోపణలు అంతుచిక్కని ప్రశ్నగా మరాయి.ధాన్యానికి సంబంధించి రైతులు డబ్బులు వేరే వాళ్ళఅకౌంట్ లోకి పడ్డాయని,వాటిని తిరిగి రైతులకు ఇచ్చామని చెప్పుకుంటున్న సొసైటీ సిబ్బంది సుమారు 1300 పైగా ఉన్న సభ్యులు,12 మంది డైరెక్టర్లు,నలుగురు సిబ్బంది అకౌంట్లను కాదని సొసైటీ కి సంబంధంలేని వాళ్ల ఎకౌంట్ నెంబర్లు ఎలా వచ్చాయి?వారి అకౌంట్లోకి ఎలా నగదు వేశారు?ఎప్పుడు తీశారు?ఎప్పుడు రైతులకు ఇచ్చారు?ఒకవేళ రైతులకు వెంటనే ఇస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు జాయింట్ కలెక్టర్ ని,కలెక్టర్ ని ఎందుకు కలిశారు సొసైటీ కార్యాల యంలో సిబ్బందిని ఎందుకు బంధిం చారు?సిబ్బందిని బంధించే అంతవరకు రైతులు కష్టాన్ని ఏ ఉద్దేశంతో తమ దగ్గర ఉంచుకున్నాం ు?లోకల్ ఆధార్ కార్డు లేదని రైతులకు సభ్యత్వం




ఇవ్వనివారు,భూమి లేని రైతులకు లోన్లు ఎలా ఇచ్చారు?ఈ ఆరోపణలన్నీ ఒక ఎత్తు అయితే ఆరోపణలన్నీ గత పాలకుల సమయంలో జరిగితే ప్రస్తుత పాలకవర్గం తనదేనని పూసుకోవటానికి ప్రోత్సహిస్తున్నది ఎవరు? గత పాలకవర్గం మీద ఆరోపణలు వస్తే ప్రస్తుత పాలకవర్గం తన అనుచరులతో రగడ చేయటానికి వ్యూహాలు రచించాల్సిన వెనుక ఉన్న ఆంతర్యమేమిటి? ఇలా ఎన్నో అంతుచిక్కని ప్రశ్నలుగా మిగిలిపోయాయి.

**డ్యూటీయా...వ్యూహమా?**

పలు పత్రికల్లో కుర్నవల్లి సొసైటీ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు సోమవారం విచారణకు ఆదేశించగా అదే సమయంలో ప్రభుత్వం లోని కొన్ని శాఖల అధికారులు సొసైటీ సిబ్బంది వల్ల సమస్యలు ఎదుర్కొన్న రైతుల వద్దకు వెళ్ళటంతో వీళ్లే విచారణ అధికారులు అనుకుని రైతుల తమ సమస్యలను చెప్పుకున్నారు కానీ సొసైటీ కార్యాలయంలో విచారణ అధికారి చెంతకు వెళ్లలేదు. ఏది ఏమైనా ప్రజా పాలన చేస్తామంటున్న ఇందిరమ్మ రాజ్యంలో కూడా ఆర్థిక బంధంతో ఆరోపణలు మటుమాయమైతున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్,మంత్రులు స్పందించి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సెక్షన్ 51 ఎంక్వాయిరీ జరిపించాలని రైతుల కోరుతున్నారు.

# రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు.....

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్**

**-2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 323 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**-దొడ్డు, సన్న రకం ధాన్యం గుర్తింపుపై అధికారులకు శిక్షణ**

**-సన్న రకం ధాన్యం బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే దక్కేలా చూడాలి**

**-ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర గనుల శాఖ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం చేపట్టిన చర్యల వివరాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సన్న రకం ధాన్యం క్రింద ఏ ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశం రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు వడ్లు, సన్న వడ్లకు తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం అలాట్మెంట్ చేయాలని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ తాలు పేరుతో కోతలు పెట్టవద్దని అన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే అందాలని అన్నారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతం ఆంధ్రప్రదేశ్ నుంచి ఎటువంటి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పట్ల సానుకూలత వచ్చే విధంగా అధికారులు పని చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు సకాలంలో చెల్లింపులు, సన్న రకం ధాన్యానికి బోనస్ వెంట వెంటనే అందేలా చూడాలన్నారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల పరిధిలో వీలైనంతవరకు రైతుకు అనుకూలంగా ఉంటూ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల (1.3 లక్షల సన్న రకం, 70 వేల దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని, గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో డీసీఎంఎస్ ద్వారా 27, డిఆర్డీఏ ద్వారా 138, పిఏసీఎస్ ద్వారా 158 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు మొదలగు మౌళిక వసతులు కల్పించామని అన్నారు. మన జిల్లా సరిహద్దు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నందున 14 చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేశామని, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు షిఫ్టులలో చెక్ పోస్ట్ వద్ద ఉండేలా చర్యలుతీసుకున్నామని అన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని చెక్ పోస్ట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, లోకల్ రైతు, ధాన్యం దిగుబడి వివరాలను సర్టిఫై చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ప్రైవేటు గోదాములలో అందుబాటులో ఉన్న స్థలం గుర్తించామని అన్నారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, పాల్గొన్నారు.

## ఈ నెల 10 తేది గౌడ వన సమారాదన

**-పెనుబల్లిలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గౌడ వన సమారాధన ను విజయవంతం చే యాలని పెనుబల్లి మండల గౌడ సంఘం పిలుపు నిచ్చారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న ఆదివారం గౌడ వనసమారాధన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెనుబల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న గౌడ బంధువులు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.



తెలంగాణ విచ్చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్ధవంతమైన సేవలు అందాలి.....

**-అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-పి. హెచ్.సి లో అందుబాటులో ఉన్న డ్రగ్స్ (మందుల) వివరాలతో బోర్డు ఏర్పాటు**

**-బయోమెట్రిక్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు**

**-గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై దృష్టి సారించాలి**

**-వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్ధవంతమైన సేవలు అందాలని, ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్న మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు, తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమరిృంచాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి క్రింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. లో బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయ ాలని, పి.హెచ్.సి. వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు. టీబీ కేసుల గుర్తింపు, వారికి అవసరమైన చికిత్స అందించడం, మొదలగు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ఫస్ట్ టైం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న పి.హెచ్.సి. కేంద్రాల పరిధి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనీమియా కేసులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కగా జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందాలని, అనీమియా ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు సంబంధించి కనీస వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు కనీస వైద్య పరీక్ష నిర్వహించాలని, సమస్యాత్మకంగా ఉన్న పిల్లలకు వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రిలో అవసరమైన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా టిబి అధికారి డా. వి. సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలాబెరా కంపెనీకు 28 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళజాతి కంపెనీ కొలాబెరా వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అర్హులైన 120 మంది సి.యస్.సి., ఈ.సి.ఈ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఎనలిస్ట్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు 6 నెలల శిక్షణా కాలంలో 3 లక్షల రూపాయలు లభిస్తుందని, శిక్షణ అనంతరం హెచ్.సి.ఎల్.కు అర్హత సాధించిన వారికి 4 లక్షల రూపాయలు వార్షిక ఆధాయంగా అందుతుందని వారు తెలివారు. తమ కళాశాల విద్యార్థులకు విధ్యార్జన తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎల్లప్పుడు అగ్రగామిగా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు అకాడమిక్ తరగతులతో పాటు వారికి శిక్షణ కోసం వివిధ కంపెనీల ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్, సిస్కో నెట్వర్కింగ్, పైధాన్ ట్రైనింగ్, ఎ.డబ్ల్యు.యస్., సర్టిఫికేషన్ మొదలైన వాటిలో శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అని తెలిపారు. ఇలాంటి కాం్యక్రవాల ద్వారానే కళాశాల గత కొన్ని సంవత్సరాలుగా 275, 294 400 పై చిలుకు నియామకాలతో జిల్లాలోనే అగ్రగామిగా కొనసాగుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు సరైన శిక్షణ అందించటానికి ఇన్ఫోసిస్, ఐసిటి అకాడమి, టాస్క్, కోడతంత్ర తదితర సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు 'లెర్నింగ్ బై డూయింగ్' అనే నినాదంతో విద్యతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కునేటట్లుగా వారికి సరైన రీతిలో శిక్షణ అందించడానికి కళాశాల ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తు ఏర్పరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొలబెరా కంపెనీ ప్రతినిధి సోను త్యాగి, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్, జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. యన్. శ్రీనివాసరావు, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అంక్షలు లేకుండా పత్తికొనుగోలు చేయాలి.. అవునూరి మధు

## -సీసీఐలో దోపిడికి గురవుతున్న రైతులు..








**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్5) మండల కేంద్రంలోని జిన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోళ్లలో అంక్షల మూలంగా మధ్య దళారీలు రైతులను దోచుకుంటున్నారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అవునూరి మధు విమర్శించారు. మంగళవారం కారేపల్లి సీసీఐ కొనుగోలు కేంద్రంలో ఎన్డీ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లపై అందోళన నిర్వహించారు. ఈసందర్భంగా అవునూరి మధు మాట్లాడుతూ తేమ పేరుతో పత్తిని సీసీఐ కొనుగోలుకు విముఖత చూపుతున్నారన్నారు. కారేపల్లి సీసీఐ కేంద్రంలో ప్రభుత్వం సర్క్యూలర్ లేకుండా నిర్వహిస్తున్నారని, ఈనెల 10 తేది వరకు పత్తికొనుగోలు చేయటం లేదంటూ అధి కారులు ఇష్టంవచ్చినట్లు ప్రకటించటంపై అగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుక రాగా స్పందించిన కలెక్టర్ చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీసీఐ అధికారులు, వ్యాపారస్తులు కుమ్మకై రైతును దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. రైతు సీసీఐకి తీసుకవచ్చిన పత్తిని కొనుగోలుచేయాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని చైతన్యం చేసి దోపిడిపై పోరాటం చేస్తామన్నారు. ఎన్డీ ఆధ్వర్యంలో అఖిల పక్షంను సమావేశపర్చి దశల వారి అందోళన చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాశ్, నాయకులు నర్సింహరావు, రైతులు పెర్ని వెంకటే శ్వర్లు, గుగులోత్ రమేష్, చిరంజీవి, మస్తాన్, చింతా రజిత, రవికుమార్, మోతీలాల్ పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించండి

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)– సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులను జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని, విద్యార్థులు రూపొందించేటట్లు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో అన్నపురెడ్డిపల్లిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శన పై జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన కేవలం అలంకరణ కోసం కాకుండా దాని ద్వారా విద్యార్థులు గుణాత్మకమైన వ్యవసాయ వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా తయారయ్యేటట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మంచి ప్రాజెక్టుల రూపొందించాలని సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాలైన ఆహారం, ఆరోగ్యం పరిశుభ్రత, గణిత నమూనాలు, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణ, సహజ వ్యవసాయం, రవాణా, సమాచార వ్యవస్థ, విప త్తు నిర్వహణ అనే అంశాలను వివరిస్తూ వాటిలో ఎటువంటి ప్రాజెక్టులు రూపకల్పన చేయవచ్చు అనే అంశాలను విశదీకరించారు. అంతేగాక జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మునగ సాగు, వర్షపునీటి గుంటల తయారీ, అలాగే సాంప్ర దాయ నిర్మాణ పద్ధతులు వంటి వాటి గురించి వివరిస్తూ వీటిలో ఉపాధ్యాయుల ఆలోచనత్మ కమైన ప్రాజెక్టులను తయారుచేసి విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగేటట్లుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజ శేఖర్, జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతి రాజు, రిసోర్స్ పర్సన్ లు సంపత్ కుమార్, చంద్రశేఖర్, జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్‌లో తక్షణమే సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

-మార్కెట్‌లో సీసీఐ కేంద్రం లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

-తుమ్మల తక్షణమే స్పందించి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయాలి

-విలేకరులతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు ఆర్. జే. సీ. కృష్ణ







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పత్తి రైతుల బాధలను అర్థం చేసుకొని తక్షణమే ఖమ్మం పత్తి మార్కెట్ లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఖమ్మం వ్యవ సాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ .జె .సి కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఆయన బీఆర్ ఎస్ ప్రతినిధి బృందం తో కలిసి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, రైతులతో మాట్లాడిన కృష్ణ అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని వేరేచోట ఏర్పాటు చేసి ఖమ్మం పత్తి మార్కెట్ లో విస్మరించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకుసరైన గిట్టుబాటు ధర రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు ఈ రోజు రైతు పరిస్థితి చూస్తే చాలా దయనీయంగా ఉందని , గిట్టుబాటు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు .గతంలో పత్తి మార్కెట్ లో గొడవలు జరిగాయని ఈసారి ఇక్కడ సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా వేరే చోట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని , అధికారులు, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు జోక్యం చేసుకుని తక్షణమే మార్కెట్ లో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు .జిమ్మింగ్ మిల్లు కు రైతులు పత్తి ని తీసుకొని వెళితే తేమ తదితర సాంకేతిక కారణాలు చెప్పి తిరిగి వెనక్కి పంపిస్తున్నారని, అందువల్ల రైతులు పెద్ద ఎత్తున అక్కడికి పోకుండా మార్కెట్ కే పత్తిని తీసుకొని వస్తున్నారని చెప్పారు. మంత్రి తుమ్మల స్పందించి తక్షణమే వ్యాపారులు తో ప్రత్యేకించి సమావేశం ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు పత్తి మార్కెట్ లో 6500 మించి మద్దతు ధర లభించడం లేదని ,7500 పైగా రైతులకు మద్దతు ధర లభించాల్సి ఉందని అన్నారు ఖమ్మంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, రైతులకు గిట్టుబాటు ధర కూడా లభించే అవకాశం కూడా ఉంటుందని ఆయన గుర్తుచేశారు రైతులకు భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మార్కెట్ సందర్శించి రైతుల బాధలను అడిగి తెలుసుకున్నామని అన్నారు. రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గిట్టుబాటు ధర లభించక కన్నీటి పర్యంతం అవుతున్నారని కృష్ణ తెలిపారు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు జోక్యం చేసుకొని రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆర్జేసీ కృష్ణ అన్నారు .

# టిపిటిఎఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

-అధ్యక్షుడిగా టి గోవిందరావు,ప్రధాన కార్యదర్శిగా.బి.రామారావు

-అభినందనలు తెలిపిన తోటి ఉపాధ్యాయులు






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో మంగళవారం టిపిటిఎఫ్ మండల జనరల్ కౌన్సిల్ సమావేశం పాత వికాస స్కూల్ సిఎంఆర్ ట్రస్ట్ భవన్ లో అధ్యక్షుడు టి గోవిందరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ విజయ్, ఉపాధ్యక్షుడు టి.వెంగళరావు,ఎన్నికల పరిశీలకులుగా జి మల్లయ్య హాజరైనారు.జరిగిన సమావేశం అనంతరం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించగా టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా. టి.గోవిందరావు, మండల ప్రధాన కార్యదర్శిగా.బి.రామారావు లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమం అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ...అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.ఉపాధ్యాయుల మధ్య స్వేచ్ఛపూరితమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎస్ విజయ్,టి వెంకటరావు,జిల్లా కౌన్సిలర్ శంకర్,సురేష్ కుమార్,వెంకన్న,నాగుల మీర,రామారావు,జ్యోతి లెనిన్,భాగ్యలక్ష్మి, వాణిశ్రీ,నాగరాజు,టిపిటిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సభలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మంగళవారం హైదరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో ఈ సభ జరిగింది. సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలందరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునివ్వగా.. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి.. పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ ఆకస్మిక పర్యటన తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అలివేలు సూపర్వైజర్ దూప్ సింగ్ పిహెచ్ఎన్ నిర్మల్ జ్యోతి హెల్త్ సూపర్వైజర్లు ప్రేమలతో వినయ్ కుమారి ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు కోసం ఎదురు-చూపులు

**-టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది, - ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి గిరిజనులను ఆదుకోండి**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

గత పది సంవత్సరాలుగా ఇళ్ల కోసం పేదలు ఎదురు చూస్తున్నారని ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆశతో ఉన్నారని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పేదలను మోసం చేసిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆది నారాయణ విమర్శి ంచారు .సత్తుపల్లి మండలం చెరుకుపల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల ఇల్లు లేక వర్షం వస్తే అనేక రకాలు ఇబ్బందులు పడుతూ ఎండకు ఎండుతూ వానకు తడిస్తే ఇబ్బంది పడుతున్నారని గత ప్రభుత్వం ఇల్లు ఇస్తామని పేదలను ఇదిగో అదిగో అంటూ పది సంవత్సరాలు కాలం వెల్ల తీసి మోసం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో గతంలో వేలాది మందికి నియోజకవర్గంలో ఇల్లు వచ్చాయని మళ్లీ వీళ్ళ కోసం పేదలు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే అర్హులైన వారందరికీ వారి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కెసిఆర్ ప్రభుత్వం పేదలో గత 30 సంవత్సరాలుగా మూడుసార్లు చేసుకున్న భూములను అక్రమంగా లాక్కొని వారు ఇబ్బందులుపాలు చేసిందని చెరుకుపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలి ఇచ్చి గిరిజనులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య చెరుకుపల్లి నాయకులు తాటి కుమారి గడ్డం రాజులు తాటి రాజులు తాటి చిన్న వీరభద్రం దాటిన నాగేంద్ర నాయకులు తారబోయిన రాజమ్మ తిరుపతమ్మ గడ్డం లక్ష్మి కూరం మహేష్ మహాలక్ష్మి చంటి శ్రావణి సారిక సీతారాములు తాటిరత్తమ్మ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య ల సంస్కరణల సందర్భంగా ఇల్లందు పట్టణంలో పిడి ఎస్యు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో కాంపాటి పృథ్వి అధ్యక్షతన జరిగిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నీలం రామచంద్రయ్యల సంస్కరణ సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు వేలాదిమంది విద్యార్థులతో జగదాంబ సెంటర్ నుండి పాత బస్టాండ్, బుగ్గ వాగు మీదుగా సభ ప్రాంగణమైన సాహితి డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి. ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి ,విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ ,పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం స్థాపన కోసం పోరాడుతూ అమరులైన వీరుల ప్రాణత్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. విప్లవకారులు మరణించినప్పటికీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటాల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని తెలిపారు.78 సంవత్సరాల భారత పార్లమెంటరీ పాలన ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయిందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, అరికట్టలేక పోయారని, ప్రజలకు కనీసం అంతరాలు లేని ఉచిత విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. తెలంగాణ




రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ దళిత ,గిరిజన ,బడుగు, బలహీన పేద వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల మాటేమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మడి అనురాధ, పి ఓ డబ్ల్యు మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, పి.వై.ఎల్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, ఎ.ఐ.పి.కె.ఎస్. జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న పిడిఎస్యు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గొని ప్రసంగించారు. పి.డి.ఎస్.యు.జిల్లా నాయకులు బానోత్ నరేందర్, మునిగేల శివ, పార్థసారథి, ఎనగంటి వంశీ, గంగాధర గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువను పూడ్చి...రోడ్డు వేస్తున్నారు....!



**-అగ్రహించిన రైతులు పనులు నిలిపివేత**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రహదారి నిర్మాణం సందర్భంగా నిబం ధనలు ఉల్లంఘించి పంట కాలువ ను పూడ్చివేస్తున్నారని బాధిత రైతులు అగ్ర హించి మంగళవారం పనులను నిలిపివే శారు.పని వద్ద ఆందోళన నిర్వహించారు. మండలం లోని తిరుమ లాపురం నుంచి బైరవునిపల్లి చెరువు వద్ద కు డొంక రోడ్డు నిర్మాణం చేపట్టారు.కాగా డొంక రోడ్డు కు ఇరువైపులా సమానం వేయకుండా ఓ పక్కనే ఎక్కువగా వేస్తున్నారని బాధిత రైతులు ఆరోపించారు.దీని వలన సన్న,చిన్న కారు రైతులకు జీవనాధారమైన పంట కాలువను పూడ్చారని ఆరోపించారు.పలుమార్లు అధికారులకు,కాంట్రాక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని బాధిత రైతులు వాపో యారు.దీంతో మంగళవారం పని చేయకుండా అడ్డుకున్నారు. పంట కాలువ పూడ్చిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు.వివిద డిమాండతో కూడిన వినతీ పత్రం అందించారు. పూడ్చిన కాలువను తీయకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఇరువైపులా రహ దారిని సమానంగా వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పి భాగ్యమ్మ, అరుణ,కే సత్యనారాయణ,బసవయ్య,లక్ష్మీనరసయ్య, బొబ్బమ్మ,శ్రీనివాసరావు, భద్రమ్మ,పద్మ,వినోద్ కుమార్,బి కృష్ణ,రాజు, వెంకన్న,వెంకమ్మ, వెంకటేశ్వర్లు,సంధ్యా,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నాగుల చవితి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం మహిళలు పెద్ద ఎత్తున కన్నుల పండుగగా నాగుల చవితి జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా వేకువజామున నాగుల పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు, గుడ్లు, పూలు, పండ్లు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున నాగుల పుట్టలో పాలు పోసి పూజలు చేస్తే వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరి సంపదలు కలుగుతాయని, వారి మాంగళ్య బలం సమృద్ధిగా ఉంటుందన్నారు.

## అమరవీరుల వర్ధంతి బహిరంగసభను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 8న కాచనపల్లిలో అమరవీరుల వర్ధంతి బహిరంగ సభ నిర్వహించబడునని, సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి . ప్రసాద్ లు మంగళవారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల ప్రజా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ చింతా లక్ష్మి,బేతంపూడి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరుశురాములు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు ,నంబూరి సీతారామారావు సతీమణి పిఓడబ్ల్యు నాయకురాలు సునేన, 80 సంవత్సరాల సీనియర్ గిరిజన నాయకుడు కోటన్న లను, పట్టుకొని చిత్రహింసల పాలు చేసి, కాల్చి చంపేసి పోలీసులు ఎన్ కౌంటర్ కథ అల్లారని అన్నారు. ఈనెల 8న కాచనపల్లిలో కాచనపల్లి అమరవీరుల బహిరంగ సభకు మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పెట్రాంచలక ,తుమ్మల చలక,బేతంపూడి గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు గుగులోతు రామచందర్, గుగులోతు చంద్య, ఆంగోత్ బాలు, చింతా లాలమ్మ, ఈసం రమేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వైభవంగా నాగుల చవితి వేడుకలు



కామేపల్లి సూర్యమేజర్ న్యూస్ కార్తీకమాసం చతుర్థి నాడు వచ్చే నాగుల చవితి వేడుకలను మండలంలో మహిళల అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా మహిళలను పాము పుట్టల వద్దకు చేరుకొని పూజలు చేసి నాగదేవతకు పాలు పోసి ముక్కలు చెల్లించుకున్నారు నైవేద్యాలు సమర్పించుకున్నారు ఈ సందర్భంగా వ్యవసాయ పనులలో చేలు పంట పొలాల్లో పడక తొక్కితే పగవాడి కాదని అనుకో నడుము తొక్కితే నా వాడు అనుకో నాకు నువ్వు ఎదురు పడవద్దు నీకు నేను ఎదురుపడను అంటూతమకు ఎలాంటి హాని చేకూర్చవద్దని నాగదేవతకు మొక్కుకున్నారు అనంతరం స్థానిక శివాలయాల్లోనూ పూజలు అభిషేకాలు జరుపుకున్నారు గోపాలపురం కాలనీలో అల్లరాము కళ్యాణి దంపతులు తోపాటు స్థానికుల సహకారంతో నాకు పుట్టకు చుట్టూ ప్రహరీ ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి సౌకర్యంగాషెడ్ ఏర్పాటు చేయటంతో అందరూ అభినందించారు.

# అమరవీరుల త్యాగాలను ఆశయాలను కొనసాగిద్దాం...

### –అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన..మండల కార్యదర్శి వై ప్రకాష్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్05)మండలంలోనిసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సింగరేణి మండలం మాదారం మంగళ తండ గోవింద తండా గ్రామాలలో అమరవీరులు కామ్రేడ్ తుమ్మలపల్లి హనుమంతరావు షేక్ బిక్కుమియా ధారావత్ కసన కాలియా స్థూపాలపై జెండాలు ఎగరవేసి నివాళులర్పించడం జరిగింది. వై ప్రకాష్ మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అసమానతలు లేని సమ సమాజ స్థాపన ధ్యేయంగా 1969 నుండి నేటి వరకు రాజ్య హింస బూటకపోయిన కౌంటర్లు భూస్వాముల గుండాల చేతిలో 15,000 మంది విప్లవకారులు వీరులు వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినారని వారి త్యాగాలతో దున్నేవానికి భూమి కావాలని లక్ష్యంతో 10 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి వాటి పట్టా హక్కులు సాధించి పేద ప్రజలకు పంచడం జరిగిందని కార్మిక కర్షక ఉద్యోగ మహిళ యువజన హక్కులను సాధించుకోవడం జరిగిందని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ అటవీక్కుల చట్టం పీసా చట్టం హక్కులను నిర్వీర్యం చేసే నలభై నాలుగు కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి అన్ని వర్గాల పేద ప్రజలను నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని దేశాన్ని దేశ సంపదను భూములను పరిశ్రమలను ఖనిజ సంపదను ఆధాని అంబానీలకు తాకట్టు పెట్టినారని ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ముక్తకంఠంతో ఖండించి ప్రతిఘటన పోరాటాలలో భాగస్వాములై ముందుండి పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్ కావేటి నాగేశ్వరరావు గడ్డం వెంకన్న ఎర్రయ్య సతీష ప్రసాదు వీరు నరసింహారావు భద్రమ్మ నరేష్ అంజి తావూరియా పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే

### –మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
### –సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపు
### –ఘనంగా ఉత్సాహపురితంగా జరిగిన సిపిఎం రఘునాదపాలెం మండల నాల్గోవ మహాసభ






రఘునాదపాలెం,(మేజర్ న్యూస్): పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.స్థానిక పువ్వాడ. ఉదయ్ కుమార్ నగర్ గ్రామంలో సిపిఎం రఘునాదపాలెం మండల నాల్గవ మహాసభ మండల నాయకులు షేక్.రహీం,మంగా,కుమార్ ల అధ్యక్షతన ఘనంగా ఉత్సాహపూరితంగా జరిగింది.మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపికైన సిపిఎం శ్రేణులు హాజరైయ్యారు. మహాసభ ప్రారంభానికి ముందు పువ్వాడ నగర్ లో సిపిఎం పతకాన్ని సీనియర్ నాయకులు షేక్. జానిమియ గారు ఎగరవేసి స్తుపానీ ఆవిష్కరించారు.ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవడం లేదని వారు ఆరోపించారు. హామీల అమలుకు పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని,పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి గత మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టాడు. అనంతరం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడిందని, భవిష్యత్ లో మండలంలో సిపిఎం బలోపేతానికి కార్యకర్తలు అందరు కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, నవీన్ రెడ్డి, ప్రజా కవి దేవేంద్ర, ఎర్ర శ్రీనివాసరావు,దొంగల తిరుపతిరావు, తుమ్మ విష్ణువర్ధన్,పిన్నీటి రమ్య, జబ్బర్, ఎస్ కె వి ఏ మీరా, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం, అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, బండారు యాకయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కూచిపూడి.నరేష్, ఇమామ్, గ్రామ కార్యదర్శి కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల, వివరాల కొరకు కుటుంబ సర్వే ఈనెల 6 నుంచి చేపడుతున్నారు కావున ఈ సర్వేలో మీ గ్రామాల్లో దగ్గరుండి ప్రతి కుటుంబం ను సర్వే చేయించడానికి సహకరించగలరు, ఈ సర్వే ద్వారా రేపు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, పలు రాయితీలు, ప్రభుత్వం ద్వారా బెనిఫిట్స్ రావాలంటే తప్పకుండా ఈ సర్వేలో ప్రతి కుటుంబం నమోదు కావాలి అలాగే ఈ సర్వే ద్వారా రిజర్వేషన్లు అన్ని కులాల వారికి అందుతాయి మీ గ్రామానికి ఎన్యుమ రేటర్లు వచ్చినప్పుడు వారికి ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంక్ అప్పుల పాస్ బుక్కులు, పట్టాదారు పాస్ బుక్కులు తదితర ఆధారాలను వెంటనే సమర్పించి కుటుంబ సర్వే నమోదు చేయించుటకు అధికారులకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 5 :**

కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు రోడ్లో గల శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం మందు వేచి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి భక్తులు అభిషేకము పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు అందులో భాగంగా అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ అంటారు ఈ పండుగను పురస్కరించుకుని ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు తిరువూరు రోడ్ లో గల శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం నందు మహిళలు తండోప తండాలుగా కుటుంబ సమేతగా పాముల పుట్ట వద్దకు చేరుకుని ధూప నైవేద్యాలతో పుట్టలో పాలు పోస్తూ సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాల్లో నిమగ్నులు అయినారు నాగుల చవితినాడు నాగేంద్రుని శివ భావంతో అర్పిస్తే సర్వ రోగాలు పోయి సౌభాగ్యవంతులు అవుతారని మహిళల ఆత్మవిశ్వాసం ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు అశేష మహిళా భక్తులు పాల్గొన్నారు.



# వైరాలో నాగుల చవితి పూజలు

### - పాము పుట్ట దగ్గర నాగేంద్రుడికి భక్తుల పూజలు
### -నాగేంద్రుడికి పూజలు చేసి శివాలయానికి వెళుతున్న భక్తులు
### -కార్తీక మాసం సందర్భంగా శివాలయాలకు పోటెత్తిన భక్తులు

**వైరా టౌన్, (సూర్య ప్రతినిధి):-**

వైరా మండల వ్యాప్తంగా నాగుల చవితిని మంగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు.పాము పుట్టల దగ్గరకి కుటుంబ సమేతంగా చేరుకొని నాగేంద్రుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా కార్తీకమాసం కావడంతో నాగేంద్రుడికి పూజ చేసి భక్తులు శివాలయానికి పోటెత్తారు.నాగుల చవితి నాడు సాంప్రదాయ బద్ధంగా పూజలు చేస్తే సర్వ రోగాలు పోయి సౌభాగ్యవంతులు అవుతారని మహిళల ఆత్మవిశ్వాసం.



# రెండవ ఏఎన్ఎంల మహాసభలను జయప్రదం చేయండి

## -తోట రామాంజనేయులు పిలుపు.

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**




ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హోటల్ నందు జరిగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంగం ( ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. వైరాలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను ఏఎన్ఎంలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు గత 17 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎం గా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. త 17 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ ప్రభుత్వము తమను కనికరించలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికిని తమ జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్లైన్ పనులు చేయాల్సి వస్తుందని చాలామంది రిటైర్మెంట్ అయ్యారని మరి కొంతమంది డిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వచ్చినవారు చివరికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగి గానే పదవి విమరణనో లేక మరణం తోనే జీవితం ముగుస్తుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి పని చేసే వారికి ఎటువంటి హెల్త్ కార్డు లేదన్నారు. వాస్తవానికి రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు వీరి జీతం చాలా తక్కువగా ఉంటుందని కాంట్రాక్టు పద్ధతిలో నెలకు 52000 రావాల్సిన వారికీ 27,000 వస్తుందన్నారు. ఆ వచ్చే 27000 లలో రికార్డులకు , ఉద్యోగంలోని ఇతర ఖర్చులకు 10వేలకు పైగా హెచ్చించాల్సి వస్తుందన్నారు. వీరి జీతాన్ని చూపించి వీరిలో కొంతమందికి రేషన్ కార్డు తొలగించారని తద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా మాకు ఉపయోగపడటం లేదన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేసే వీళ్లకు ఏ ప్రభుత్వం కూడా కనీసం హెల్త్ కార్డు కూడా ఇవ్వలేని దారుణమైన స్థితిలో వారున్నారన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నిరవధికా సమ్మె నిర్వహించినప్పుడు సమస్యల పరిష్కరిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ ఆ హామీలను వరకు నెరవేర్చ లేదన్నారు. ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎలైట్ హోటల్ నందు జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభలో భవిష్యత్తు పోరాటాల గురించి చర్చించి కార్యక్రమాల రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు గారపాటి అశోక్, సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మండల నాయకులు కొండా రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం లో సంఘం (ఏఐటీయూసీ ) పిఎస్సీ నాయకులు సత్యవతి, కవిత, జ్యోతి, బేబీ రాణి, శ్రీలత, కృపవరం , విజయనిర్మల ,వసంతలి తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అధికారులు

**సత్తుపల్లి మేజర్/ వెంసుర్ సూర్య న్యూస్.**




ఆంధ్ర ప్రాంతం నుంచి అక్రమంగా తరలివస్తున్న ధాన్యాన్ని నియంత్రించేందుకు వెంకటాపురం, కేజీ మల్లెల ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ లను మండల స్థాయి అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం బోనస్ ప్రకటించిన నేపథ్యంలో ఆంధ్ర నుంచి భారీగా ధాన్యం తెలంగాణకు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వీరప్రసాద్, తాసిల్దార్ ఎంఎ రాజు తెలిపారు. ఆంధ్ర నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఆర్ ఐ చిరంజీవి, ఏఎస్ఐ రత్నం, కానిస్టేబుల్ వేలాద్రి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిమెంట్ బాండ్ లేకుంటే మొక్కజొన్న సాగు చేయొద్దు:-

## - ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ




**వైరాటౌన్,(సూర్య ప్రతినిధి):-**

మండలానికి చెందిన రైతులు కంపెనీ అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న సాగు చేయొద్దని వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని రెబ్బవరం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రస్తుతం యాసంగిలో విత్తన మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా కంపెనీల పేరు చెప్పుకుంటూ గ్రామాల్లో పర్యటించే ఏజెంట్ లో మాటలు నమ్మొద్దని తెలిపారు.అనంతరం రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా ఖానాపురం గ్రామంలో యాసంగి పంటలో కలుపు నివారణ చర్యలపై శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగేశ్వరావు, షేక్ లాల్ మహమ్మద్,ఆకుల గోవిందరాజు, షేక్ దస్తగిరి, మేడిపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు రాజేష్ కీర్తి,వాసంతి,వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాల కొరకు వేమన పద్య పుస్తకాల అందచేత



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

వేంసూరు మండలంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలకు లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రచురించిన వేమన శతక పద్యపుస్తకాలను అందచేసింది. మంగళవారం వేంసూరు మండలం చౌడవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో లైవ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గంధ్ర కిషోర్ కుమార్ రెడ్డి మండల విద్యాధికారి చెలంచర్ల వెంకటేశ్వరరావుకు ఈ పుస్తకాలను అందచేసారు. తన తల్లిదండ్రులైన గంధ్ర రామిరెడ్డి,లక్ష్మీ కాంతమ్మల జ్ఞాపకార్థం వేమన పద్య పుస్తకాలు ప్రచురించి విద్యార్థులను మాతృభాషలో తీర్చి దిద్దడంతోపాటు విలువల పెంపుదలకై అందచేస్తున్నట్లు గంధ్ర కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ.చెలంచర్ల వెంకటేశ్వర రావు మన మాట్లాడుతూ వేంసూరు మండలం లోని అన్నీ ప్రభుత్వ పాఠశాలలకు ఈ పుస్తకాలను అందచేస్తామని అన్నారు.పిల్లల మాతృభాషాభివృద్ధి కొరకు లైవ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఎంఈఓ.అభినందించారు.ఈ కార్యక్రమంలో లైవ్,సృజన సంస్థల నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు పాల్గొన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయం చేస్తున్న యువ రైతుని సన్మానించిన వినోద్ రావు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
కొనిజర్ల మండలం ఉప్పల చలక గ్రామానికి చెందిన సోమ దరియా సింగ్ సి.వి.ఆర్ కాలేజ్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసుకుని మూడు నెలలు ఎల్.అండ్.టి లో జాబ్ చేస్తూ ఆధునిక వ్యవసాయం చేయాలని పట్టుదలతో తన భూమిలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయం చేస్తున్నాడు. అది తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు సోమ దరియా సింగ్ నీ శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని చిన్న చూపు చూడకూడదని వ్యవసాయం లోనే సాయం ఉన్నదని దేశానికి వెన్నెముక రైతేనని కాబట్టి యువత వ్యవసాయ రంగంలో ముందుకు రావాలని, కొత్త పద్ధతిలో వ్యవసాయం చేస్తూ లాభాలు ఘడిస్తూ అనేక మంది రైతులకు ఆదర్శంగా నిలవాలని వారు కోరారు. వ్యవసాయ రంగం లేనిదే దేశానికి మనుగడ కష్టమని మన ప్రధాని నరేంద్ర మోడీ రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, యువ రైతులు వాటి గురుంచి అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, వైర అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, ప్రశాంత్ కుమార్, వెంకటేశ్వర్లు, వీరభద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిబిసి ని పరిశీలించిన ఎన్ఎస్పి, రైల్వే అధికారులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బి బి సి లోని ప్రధాన కాలువ డ్రాప్ లకు మరమ్మత్తులు చేపట్టాలని సోమవారం రైతు సంఘం, రైతులతో కలిసి ఎన్ఎస్పి ఆఫీస్, మండల ప్రజావాణి కార్యక్రమంలో నిరసన వ్యక్తం తెలపడంతో సూర్య మేజర్ న్యూస్ లో వచ్చిన వార్త కథనానికి స్పందించి మంగళవారం బీబీసీ పరిధిలోని ముష్టికుంట్ల సమీపంలో కాలువలను ఎన్ఎస్పి డిఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈ రాజేష్, రైల్వే జేఈ రాజేష్ లు మంగళవారం పరిశీలించారు. మైనర్ కాలువ డ్రాప్ లకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టే పనులు త్వరలో ప్రారంభిస్తామని అనంతరం రైతులు పంటలు పండించుకునేందుకు సకాలంలో సాగు నీరు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని రైతులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీమియా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రైతు సంఘం నాయకులు కొంగర భాస్కరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, షేక్ ముస్తాఫా, సిపిఎం నాయకులు దూబ శ్రీనివాసరావు, షేక్ ఖాసీం, టీఆర్ఎస్ నాయకులు దోప్ప ప్రసాద్, కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ చాంద్ పాషా, రైతులు బంధం వెంకన్న, చారగాని రామారావు, పర్సగాని గోవర్ధన్, బంధం వేణు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల కొరకు పోరాడటమే గుగులోత్ ధర్మాకు నిజమైన నివాళి

-సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు

-గుగులోత్ ధర్మా ప్రథమవర్ధంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం

- భారీ ఎత్తున తరలివచ్చిన గిరిజనులు, - గిరిజన సాంప్రదాయ ఆట, పాటలతో సాంస్కృతిక కళా ప్రదర్శన భక్త రామదాసు కళాక్షేత్రంలో భారీ సమ్మేళన సభ









**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగు లోత్ ధర్మానాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మంలో గిరి జన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని అందుకు ప్రజాస్వామికవాదులు, గిరిజన సం ఘాలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికికే ప్రమాదం వచ్చే విధంగా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం పేరుతో కులాల నిచ్చెన మెట్ల వ్యవస్థను ప్రతి ష్టించే ప్రయత్నం జరుగుతున్నదని,అందరం కలిసి తిప్పి కొట్టాలని అన న్నారు. గిరిజనుల హక్కులు సాధించాలంటే గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు అమరజీవి గుగులోత్ ధర్మా ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమి ంచాలని అదే ధర్మా కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ గుగులోత్ ధర్మా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సమస్యలతో పాట ు ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావాలవైపు ఆకర్షితుడై మార్క్సిస్టు పార్టీలో అంచలం చెలుగా ఎదుగుతూ 1973 నుండి విద్యార్థి, యువజన సంఘాల్లో చేరి విద్యార్థి, యువకుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, పేదల సమ స్యలపై క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ నిరంతరం ఉద్యమిస్తూ అనేక విజయాలను సాధించిన ప్రజానాయకుడిగా, అందరివాడిగా గుర్తింపుప ొందారని అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ మాట్లాడుతూ ధర్మా స్ఫూర్తితో రాష్ట్ర వ్యాపితంగా గిరిజన ులు ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజన సంఘం పోరాడుతుందని అన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు, సంస్కృతి సంప్రదాయాలు వంటి అంశాలపై చర్చించడం కొరకు గిరిజన సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన సమస్యలపై పోరాడేందుకు గిరిజన నాయకులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త గిరిజన సమ్మేళనానికి హాజరై జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనసభ్యులు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, పి.సోమయ్య, గుగులోత్ ధర్మా గారి సతీమణి కౌసల్య, కొడుకు, కూతురు గుగులోతు రవి కిరణ్, ఐఆర్ఎస్, బానోతు విజయభాయి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడ్ ధర్మనాయక్, ఆర్.శ్రీరాం నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచందర్ నాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, ఏ ఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కీ నాయక్, బానోత్ రామ్మూర్తి నాయక్, హైకోర్టు న్యాయవాది జోగ్రామ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్, ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, బానోత్ రమేష్ నాయక్, టీపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్, రాములు నాయక్, సభావత్ బాలకృష్ణ, మాజీ సమాచార శాఖ కమిషనర్ గుగులోత్ శంకర్, గోర్ బంజారా టీచర్స్ అసోసియేషన్ భూక్యా శోభన్‌నాయక్, సుశీల భాయి, బీపీ నాయక్, నెహ్రూ నాయక్, వీరు నాయక్, కిషన్ నాయక్, గిరిజన సంఘం నాయకులు మూడ్ గన్యా, బాదావత్ శ్రీను, భూక్య కృష్ణ, అమర్ సింగ్, కున్సోత్ షణ్ముఖ్, కున్సోత్ ధర్మా, భూక్యా నాగేశ్వరరావు, బోడ మోహన్, దుంగ్రోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై హత్యాయత్నం కేసు నమోదు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీరంగం నరసింహనాయుడు పై హత్యాయత్నం కేసు నమోదైనట్లు స్థానిక ఎస్ఐ కే మధుబాబు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం నారాయణపురం గ్రామానికి చెందిన నర్సింశెట్టి ఉపేందర్ మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో మరో వ్యక్తితో కలిసి తన ద్విచక్ర వాహనంపై పనికి వెళుతుండగా , అదే గ్రామానికి చెందిన శ్రీరంగం నరసింహనాయుడు తన కారుతో వెనక నుండి ద్విచక్ర వాహనాన్ని ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టగా వారికి తీవ్ర గాయాలయ్యాయి.

కారుతో ఢీ కొట్టిన తర్వాత... నిందితుడు నరసింహనాయుడు కారు నుండి కిందకు దిగి ఇప్పుడు తప్పించుకున్నావు. మరోసారి అయినా నిన్ను లారీ తో గుద్ధి చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. బాధితుడైన ఉపేందర్.. తన తండ్రి అయిన శ్రీనివాసరావు పై తప్పుడు ప్రచారం చేశాడనే కోపంతో కక్ష పెంచుకున్న నరసింహనాయుడు ఉపేంద్ర పై హత్యాయత్నానికి పాల్పడటానికి కారణమని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## అమ్మవారి సన్నిధిలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

### ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉల్లి నరసింహాచార్యులు



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని రాళ్లవాగు శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాగుల చవితి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉల్లి నరసింహాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయం శుభ్రపరచబడిందని, అందంగా పూలతో, రంగుల తోరణాలతో అలంకరించబడింది వారు తెలిపారు. ఆధ్యాత్మిక శాంతిని పెంచే విధంగా భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవాలయంలోని ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రత్యేకంగా దేవికి అభిషేకం, ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. నాగుల చవితి పర్వదినం సందర్భంగా భక్తులకు ప్రత్యేక సేవలు అందించారు. పెద్దమ్మ తల్లి దర్శనం కోసం భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. పూజారులు దేవికి ప్రత్యేక హారతులు, పూజలు నిర్వహించారు . భక్తులు కూడా తమ సామర్థ్యానుసారం నైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకలలో భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మికతను అనుభూతి చెందేలా ఏర్పాట్లు జరిగిందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్వయంగా ఏర్పాట్లు చేసారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దేవీ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను నిజమైన ఇల్లులేని పేదలకు ఇవ్వాలి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు, ఇల్లు లేని ప్రతి పేదవారికి అందించాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, కాంపాటి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజశేఖరరెడ్డి హయాంలో వొచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో అనేకమంది మంది కుటుంబ సభ్యులు భార్య, పిల్లలతో కొన్ని సంవత్సరాలనుండి నివసిస్తున్నారు. అటువంటి కుటుంబాలని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అదేవిధంగా ఇంటిస్థలం లేని పేదవారికి ప్రభుత్వమే ఇంటిస్థలం చూపించి ఇల్లు మంజూరు చేసి బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు.

## విజయవంతంగా ముగిసిన తెలంగాణ జన సమితి సభ్యత్వ కార్యక్రమం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదివేల క్రియాశీల సభ్యత్వాలు, 40 వేల ప్రాథమిక సభ్యత్వాలు చేయవలసిందిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు విజయవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేశామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకటి రెండు మండలాలు మినహాయించి ప్రతి నియోజకవర్గంలో 500 క్రియాశీల సభ్యత్వాలు, 1500 ప్రాథమిక సభ్యత్వాలు పూర్తి అయినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తమ పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సైనికుల మాదిరి పనిచేస్తున్నారని కొనియాడారు. త్వరలో చర్ల, వాజేడు మండలాలలో ప్రొఫెసర్ కోదండ రామ్ పర్యటన ఉంటుందని పెద్ద ఎత్తున తమ పార్టీలో చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, కుంజా రామ్మూర్తి, వట్టం కృష్ణయ్య, ముత్తయ్య, రాములు, భద్రం, పాపారావు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరిద్దాం

### రాహుల్ గాంధీ సంకల్ప సాధనలో భాగస్వాములవుదాం

### జిల్లా కాంగ్రెస్ నేత లేళ్ల వెంకటరెడ్డి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల ప్రజలను కోరారు. 6వ తేది బుధవారం నుండి ప్రతి గ్రామంలో సర్వే అధికారులు పర్యటించి మూడు రోజులపాటు ప్రతి ఇంటికి సర్వేకు సంబంధించిన గోడ పత్రికలను అంటించి వివరాలు సేకరిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు మండల ప్రజలందరూ సహకరించి రాహుల్ గాంధీ సంకల్పం, ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సర్వే అధికారులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పట్టా పాస్ పుస్తకాలు ఇతర వివరాలను తెలిపి ప్రభుత్వం కార్యాచరణకు సహకరించాలని వెంకటరెడ్డి కోరారు.

## ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు : సబ్ ఇన్స్పెక్టర్ స్వప్న



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- ప్యాసింజర్ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ గంజి స్వప్న హెచ్చరించారు. మంగళవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్ లోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పనుల కోసం వెళుతున్న కూలీలు ఆటోల్లో పరిమితికి మించి కూలోళ్లను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలను ఆపి జరిమానా విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రవాణా చట్టం ప్రకారం ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోవడం ద్వారా ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆటోలో ఉన్న ప్రయాణికులకు ఒక్కరికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. అలాగే ఆటోలో ఎక్కించుకున్న డ్రైవర్ పై కేసు నమోదు చేయడంతో పాటు ప్రమాదానికి గురైన వారందరికీ వైద్య ఖర్చులు, ఆటో డ్రైవరే భరించాల్సి ఉంటుందని తెలిపారు. కావున పెట్టుకొని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. అలాగే ప్రయాణికులు కూడా డబ్బులు కోసం ఆలోచించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు తపాలా శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం హెడ్ పోస్ట్ మాస్టర్ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఏటా పెన్షన్ దారులు ప్రభుత్వానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుందని, రూ. 70/- నామమాత్రపు ఫీజుతో పోస్టాఫీసుల్లో సర్టిఫికెట్లు పొందే అవకాశముందని తెలిపారు. సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపులను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్ లో క్యాంపు ఉంటుంది,, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెన్షన్ దారులు ఈపీ -95 పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంక్షేమ వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గుండాల మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను, పాఠశాలలు సందర్శించి అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గాని విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్య హక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని ఆయన పిలిపిచ్చారు. చలికాలం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులకు అందించవలసిన దుప్పట్లు , వంటి సామాగ్రిని తక్షణమే అందించాలని కోరారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయని కొత్త ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై దృష్టి సారించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుండాల మండల కార్యదర్శి గంగాధరి వినయ్, కొప్పుల పవన్ కళ్యాణ్, పల్లెర్ల రవివర్మ, ఎస్కె నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పండుగ

### నాగేంద్రునికి భక్తుల ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)- నాగులచవితి పర్వదినాన్ని మంగళవారం అశ్వారావుపేటలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వినాయకపురం, నారాయణపురం, ఆసుపాక, అచ్యుతాపురం, తిరుమలకుంట, నారంవారిగూడెం, ఉసిర్లగూడెం, మామిళ్ళవారిగూడెం, నందిపాడు, అనంతారం, ఊట్లపల్లి తదితర గ్రామాలలో నాగుల చవితి వేడుకలు జరిగాయి. ఈ నేపథ్యంలో భక్తులు తలస్నానాలు ఆచరించి నాగేంద్రునికి ప్రీతిపాత్రమైన ఆవుపాలు, కోడిగ్రుడ్లు, ప్రసాదాలను తయారుచేసి పుట్టల వద్ద నాగేంద్రునికి పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని వినాయకపురం ఆలయాల సమీపంలో పుట్టల వద్ద, పట్టణంలోని శిరిడిసాయిబాబ దేవాలయం, డ్రైవర్స్ కాలనీలతో పాటు పలు ప్రాంతాలలో పంట పొలాల వద్ద గల పుట్టల్లో, జీలుగుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద నాగేంద్రునికి పాలుపోసి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాగేంద్రునికి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులను చెల్లించుకున్నారు.

# జంపాల, నీలం అమరత్వం విద్యార్థి ఉద్యమలకు స్ఫూర్తిదాయకం

**ఇల్లందు రూరల్ ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు )ఈనెల 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా మంగళవారం ఇల్లందు మండలం చీకటిగండ్ల అడవి లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో తాత్కాలిక స్థూపం నిర్మించి బిగిపిడికిలి జెండాను ఎగురవేసి విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. తాత్కాలిక స్తూపం వద్ద బిగి పిడికిలి జెండాను జిల్లా అధ్యక్షురాలు కుర్సం సింధు ఎగురవేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ అమరుల చిత్ర పటనికి పూల మాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి ని మతోన్మాదులు ఉస్మానియా యూనివర్సిటీలోనే హత్య చేశారన్నారు. ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి గ ఉన్న జంపాల చంద్రశేఖర ప్రసాద్ పిడిఎస్‌యు విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్మితం చేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాతగా నిలిచారన్నారు.నాడు విప్లవ విద్యార్థి ఉద్యమం, వివిధ ప్రజా ఉద్యమలు ఉదృతం అవుతున్న సమయంలో దేశంలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ని విధించిన సమయంలో 1974 నవంబర్ 5 నవిజయవాడ నగరంలో సిపిఐ (ఎం–ఎల్) నాయకుడు, ఉపాధ్యాయ ఏం.ఎల్.సి నీలం రామచంద్రయ్యతో పాటు జంపాల చంద్రశేఖర ప్రసాద్ లను అరెస్టు చేసి ఇల్లందు మండలం బుజ్జయిగూడెం సమీపంలోని చీకటి గండ్ల అడవి అయిన ప్రాంతంలో హత్య చేసారన్నారు.వీరే కాకుండా పిడిఎస్‌యు అగ్రనేతలు శ్రీపాద శ్రీహరి, ఇతర విప్లవ విద్యార్థి సంఘ నాయకులు ఎమర్జెన్సీకి ముందు తర్వాత అమరులు అయ్యారని వారందరికి పేరు పేరునా విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని పేర్కొన్నారు.దేశంలో నాటికి, నేటికి పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని బాహ్య రూపాంతరం తప్ప భౌతిక పరిస్థితులు గతంలానే ఉన్నాయన్నారు.సమాజ హితంగా




ఉండవలసిన విద్య ను పాలకులు వ్యాపార సరుకుగా మార్చారన్నారు. ప్రభుత్వ ఆధీనంలో అందరికీ అందాల్సిన విద్య ప్రైవేటు, కార్పోరేట్ శక్తలకు లాభాల పంటగా మారిందని, ప్రభుత్వ విద్యాలయాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఈ క్రమంలో కామన్ స్కూల్ విద్యా విధానం, అందరికీ ఒకే రకమైన విద్యా విధానం కై ఉద్యమలను ఉదృతం చేయవలసిన అవసరం ఉందన్నారు.దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థకు మతం రంగు పుసి విద్యను కాషాయకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. మతోన్మాదులు విద్యాలయాల్లో విద్యార్థుల పై వివిధ రూపేనదాడులు చేస్తున్నారని, మతాన్ని అడ్డుపెట్టుకొని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజన్ని నేడు దేశంలో అమలు చేస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతులను జైలులో నిర్బంధిస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణ హిందుత్వ ఫాసిజం కు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని, విద్య వ్యాపారికరణ, కాషాయకరణను వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా సాధనకై, అమరుల అశయ సాధనకై మరింత సంఘటితమవుతూ బలమైన ఉద్యమాలను నిర్మించాలని అదే మనం అమరులకు అర్పించే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వివేక్, అరుణ్, పవన్ నాయకులు సాగర్, ఉదయ్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనను బీసీ ఈ తెగకు చెందిన ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్రా మైనారిటీ నాయకులు, ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమ్మకంగా చేపట్టిన బీసీ కులగణన కుటుంబ సర్వే ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానునందున బీసీ ఈ తెగకు చెందిన ముస్లింలు ఉప కులాన్ని పేర్కొన వలిసి ఉంటుంది, బీసీ –ఈ ముస్లింల ఉప కులాల లో 14 రకాల వృత్తి దారులలో మీరు ఏ వృత్తి కి చెందినవరో సర్వే వారు వచ్చినప్పుడు సబ్ క్యాస్ట్ తప్పకుండ నమోదు చేయించ కోవాలని లేని యెడల బీసీ ఈ రిజర్వేషన్ వర్తించదని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. ముఖ్యంగా జీవో నెంబర్ 16 ప్రకారం ముస్లింల ఉప కులాలలో బీసీ ఈ లో 14 రకాల వృత్తి దారులు ఉండగా ఎక్కవ శాతం షైక్‌లు, ఖురేషిలు ఉన్నారని పేర్కొంటూ బీసీఈ ఉపకులాల వారు ఏమైనా సందేహాలు ఉంటే తనను సంప్రదించాలని కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలు బీసీఈలో నమోదు చేసుకోవాలి

### బీసీఈ పరిధిలోకి రాని వారు ఓసీ ముస్లింలు గా నమోదు చేసుకోవాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలందరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 33 పేజీల దరఖాస్తు ఫారంలో బీసీ–ఈలో గల 14 ముస్లిం కులాలు మరియు 64 ఉపకులాలకు చెందిన ముస్లిం లు తప్పకుండా బీసీ లో తమ కుటుంబ సభ్యులందరి వివరాలను ఇంటికొచ్చే సర్వే అధికారులకు తెలియ జెయ్యాలన్నారు.అదే విధంగ బీసీఈ పరిధి లోకి రాని 10 ముస్లిం కులాలు 19 ఉప కులాలవారు ఓసీ కాలంలో ఓసీ ముస్లిం లు గా నమోదు చేసుకోవాలని సూచించారు.రాష్ట్రం లోని ముస్లిం సోదరులందరూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇతర సమాచారం కొరకు 8520860785నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# విద్యా,వైద్య రంగాలను అభివృద్ధికి పాటుపడేవారికే ఓటేయ్యండి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదుచేసుకోండి

### ఉపాధ్యాయులతో సమావేశమైన సాయిరెడ్డి,మురళిదర్ రెడ్డి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి పాటుపడే వారికే ఉపాధ్యాయులు,ఆచార్యులు మద్దతునివ్వాలని ఏపీయుఎస్, టిపియుఎస్ మాజీ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ దందా మురళిదర్ రెడ్డి కోరారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా సాయి రెడ్డి మాట్లాడుతూ 2025 మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటును వేయడానికి అర్హత గల ఉపాధ్యాయులు,అధ్యాపకులు,ఆచార్యులు తమ ఓటును బాధ్యతగా భావించి వెంటనే నమోదు చేసుకోవలసిందిగా కోరారు.ఆన్ లైన్,ఆఫ్ లైన్ లొ దరఖాస్తు చేసుకొనుటకు దరఖాస్తు ఫామ్ 19 తీసుకోవాలని,సర్వీస్ సర్టిఫికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం చేసిన సర్వీస్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, ఓటరు ఐడి, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో ఉండాలన్నారు. 2019 లో నమోదు చేసుకున్న ఓటర్ జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్క ఉపాధ్యాయులు మళ్ళీ కొత్తగా




నమోదు చేసుకోవాలని తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఓటరు నమోదుకు బుధవారం ఒక్క రోజు మాత్రమే గడువు ఉన్నదున వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.గత మార్చిలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం విద్యారంగ, ఉపాధ్యాయుల, ఆచార్యుల సమస్యలు, మెడికల్ కళాశాలల సమస్యలు పరిష్కారమవ్వాలంటే, ప్రభుత్వ పాఠశాలలు, విద్యాలయాలు కాపాడబడాలంటే విద్యారంగ అభివృద్ధికి పాటుపడే జాతీయవాదులకు అండగా నిలిచి శాసన మండలి కౌన్సిల్ కు పంపాలని ఉపాధ్యాయులను సాయిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డి సురేష్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, మాజీ అధ్యక్షులు శివరామ కృష్ణ, పాండురంగా చారి,ప్రిన్సిపాల్స్,ఆచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

### మండల విద్యాధికారి,జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ




**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి గడ్డం మంజుల, జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారి చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా 8 ,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయిలో ఈనెల 7న నిర్వహిస్తున్న సందర్భంగా అన్ని రకాల యాజమాన్య పాఠశాలలు ఈ పరీక్షలో విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ ఈ పరీక్షలు ఎనిమిది తొమ్మిది పది తరగతుల పాఠ్యాంశాల నుండి ప్రశ్నలతో పాటు, సమకాలీన సామాజిక అంశాలతో కూడిన ప్రశ్నలు ఉంటాయన్నారు. పాఠశాల స్థాయిలో ఎన్నిక కాబడిన విద్యార్థులు, మండల స్థాయి ,తదుపరి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతారని తెలిపారు. ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్ నాగేశ్వరరావు, టి సుజాత ,జే స్రవంతి , టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే లో మున్నూరు కాపు కులస్తులందరూ నమోదు చేసుకోండి

### సంఘం అధ్యక్షులు పింగళి నరేష్ పిలుపు



**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం నుంచి జరగనున్న బీసీ జనగణలో తమ కులాన్ని విధిగా మున్నూరుకాపు కులస్థులైన వారు నమోదు చేయించుకోవాలని, నమోదులో పలు ముఖ్య సూచనలు పాటించాలని మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పింగళి నరేష్ మంగళవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కుల గణన సర్వే చేసే ఎన్యుమరేటర్ వచ్చినపుడు అన్ని విషయాలు వివరంగా చెప్పాలని కోరారు. బీసీ సామాజిక వర్గమని మున్నూరు కాపు కులస్తులమని తెలియజేయాలని కోరారు. అ కేవలం కాపు అని చెప్పినట్లు ఐతే మనం ఓసి కింద వస్తామని పేర్కొన్నారు. తర్వాత మేము కాపు కాదని బీసీ డీ అని మున్నూరు కాపు కులస్తులమని చెబితే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు.చివరగా మనలో దక్షిణ తెలంగాణలో కొంత మంది బయట ' తెలగ 'అని పిలవబడుతారని,సర్టిఫికెట్ మున్నూరు కాపు ఉన్నా కానీ సహజంగా అదే తెలగ అని పిలవ బడుతారు. అలా చెప్పినట్లైతే తెనుగు, ముదిరాజు" లేదా రెండు ఆంధ్ర లోని తెలగ, కాపు, నాయుడు గా భావించ వచ్చు. కనుక మున్నూరు కాపు కులస్తులమని గట్టిగా పేర్కొనాలి అని తెలిపారు. అదే విధంగా సర్వే మొత్తం రాసిన తర్వాత ఇంటి పెద్దగా మనం సంతకం చేసేటప్పుడు అయిన మళ్ళీ ఒకసారి ఈ విషయాలు సరిగ్గా ఉన్నాయా లేదా అనేది సరిచూసు కోవాలని కోరారు.

## టీపీఎస్ యాష్ పాండ్ కాంట్రాక్టు పనులు ఇతర కాంట్రాక్టర్లకు కూడా అప్పగించాలి

కరకవాగు, పునుకుల, పుల్లాయిగూడెం,సూరారం గ్రామ నివాసులు




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ కేటీపియస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాలైనటువంటి కరకవాగు, పునుకుల, పుల్లాయిగూడెం,సూరారం గ్రామ నివాసులము. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను (2024–25) పాండ్ యాష్ లిఫ్టింగ్ కొరకు టిజి జెన్కోకి హైకోర్టు వారు ఇచ్చిన ఆదేశాల మేరకు కేవలం యస్.టి గిరిజన కాంట్రాక్టర్లకు మాత్రమే సేల్ ఆర్డర్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేసారు. టిజి జెన్కో యాజమాన్యం వారు హైకోర్టు ఆదేశాలను అనుసరించి భద్రాచలం ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారికి స్థానిక గిరిజన కాంట్రాక్టర్లు ఎవరు అనేది ఎంపిక చేయమని టిజి జెన్కో చైర్మెన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలు జారీచేయగా ఆ ఆదేశాల ప్రకారం ఐటిడిఎ పి.ఓ. భద్రాచలం వారు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు కోరారు. ఈ ప్రక్రియలో మొత్తం 77 దరఖాస్తులు వచ్చినవి. ఆ దరఖాస్తులను కెటిపియస్ యాజమాన్యం ఐ.టి.డి.ఎ పి.ఓ భద్రాచలం కలిసి కాంట్రాక్టర్ల లిస్ట్ ను పరిశీలించి అర్హులైన 39 మంది గిరిజన కాంట్రాక్టర్లను మాత్రమేఎంపిక చేసారు. అర్హత కలిగిన జాబితాను టిజి జెన్ కో యాజమాన్యం వారికి సమర్పించియున్నారు. కానీ టిజి జెన్కో యాజమాన్యం వారు పి.ఓ ఇచ్చిన జాబితా ను కాలయాపన చేస్తున్నారు. హైకోర్టు వారు ఇచ్చినటువంటి ఆదేశాల ప్రకారంగాకోర్టులో పిటిషన్ వేసినటువంటి ముగ్గురు గిరిజన కాంట్రాక్టర్లతో పాటు స్థానిక యస్.టి గిరిజన కాంట్రాక్టర్లకు సేల్ ఆర్డర్ఇ చ్చే విధంగా గౌరవ హైకోర్టు వారు ఆదేశాలు ఇచ్చియున్నారు. కానీ 3 (ముగ్గురు) పిటిషనర్లకు మాత్రమే సేల్ ఆర్డర్ ఇవ్వడంతోవారు మాత్రమే యాష్ ట్రాన్స్పోర్టు చేసుకుంటున్నారు. మాకు మాత్రం ఎలాంటి సేల్ ఆర్డర్లు ఇవ్వలేదు. కానీ వాస్తవంగా ప్రతీ ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 1 వ తేదీ నుండి యాష్ ట్రాన్స్పోర్టు ప్రక్రియ జరిగేది. మాకు సేల్ ఆర్డర్ ఇవ్వని పక్షంలో ప్రస్తుతం ఇచ్చినటువంటి ముగ్గురు కాంట్రాక్టర్లకు సేల్ ఆర్డరను నిలుపుదల చేసి, మాకు కూడా సేల్ ఆర్డర్లు ఇప్పించవలసిందిగా గౌరవ కెటిపియస్ యాజమాన్యాలకు, ఐటిడిఎ, పి.ఓ, భద్రాచలంకి దరఖాస్తు చేసుకున్నాము. అయినప్పటికీ మాకు ఎలాంటి న్యాయం జరుగలేదు. కెటిపియస్ యాజమాన్యం,ఐ.టి.డి.ఓ, పి.ఓ, భద్రాచలం వారు ఎంపిక చేసినటువంటి 39 మంది గిరిజన కాంట్రాక్టర్లమైన మాకు త్వరితగతిన సేల్ ఆర్డర్ ఇప్పించే విధంగా టిజి జెన్కో చైర్మెన్ ,మేనేజింగ్ డైరెక్టర్ కి తగు సిఫారసులు ఇవ్వాలని మీడియా మిత్రుల ద్వారా యాజమాన్యానికి తెలియజేస్తున్నాము.

## ఏరియాలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ ట్రైనింగ్ ఏర్పాటు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** జి విటిసి కొత్తగూడెం ఏరియా లో ఆర్సిఓ క్లబ్ లో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ సేలం రాజు పాల్గొన్నారు. సింగరేణి స్థితిగతులు, సేఫ్టీ తో ఉత్పత్తి సంక్షేమ అభివృద్ధి అధిక అంశాలపై మాట్లాడడం జరిగింది. వారితోపాటు అధికారులు, నాయకులుకోటిరెడ్డి మల్లికార్జున్, ఎండి రజాక్ ,ఉపేందర్ బాబు , లక్ష్మణ్ చంద్రశేఖర్ రవీందర్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ ధర్మ ఆశయ సాధనకై పునరంకితమవుదాం..

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** స్వర్గీయ గులోతు ధర్మ ఆశయాల సాధనకై పునర్ అంకితం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మంచి కంటి భవన్లో ధర్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ధర్మాచిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై కమ్యూనిస్టు రాజకీయాల్లో నలభై సంవత్సరాలు పాటు క్రమశిక్షణగా ధర్మా పని చేశాడని ఆయన కొనియాడారు. సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకొని కార్మిక వర్గ పోరాటాలకు నాయకత్వం వహించడమే గొప్ప అని భావించి మొదట కార్మిక వర్గంలో అలాగే యువజన రంగాన్ని బలోపేతం చేయడంలో ధర్మ కీలకపాత్ర పోషించారన్నారు. ప్రత్యేకించి మైదాన ప్రాంత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గిరిజనులను చైతన్యం చేయడం కోసం అనేక రకాల పోరాటాలు ధర్మానాయకత్వంలో జరిగాయన్నారు. తండాలను గ్రామపంచాయతీలో గుర్తించాలని ధర్మా చేసిన పోరు పాదయాత్ర ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకం ఎన్నటికీ మరిచిపోరన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తన వంతు పాత్రను పోషించేవాడని సమస్యను ఎంచుకుంటే పరిష్కారమయ్యేంతవరకు కృషి చేయడంలో ధర్మ అందరికీ ఆదర్శమన్నారు. ఆర్థిక దోపిడీ సామాజిక వివక్షత లేని సమాజం కోసం ధర్మ పరితపించాడని ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం కావడమే ధర్మాకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కే సమ్మయ్య, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, కాలంగి హరికృష్ణ, పద్మ, రామ్ చరణ్, సతీష్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి జీతంలో కట్ చేసిన రూ 500 వెంటనే చెల్లించాలి

ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్లో ఐఎన్టీయూసీ అధినాయకత్వం సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కార్మికుల అక్టోబర్ నెల జీతంలో గుర్తింపు సంఘం నాయకులు దేవాలయ నిధి కోడ్ నెంబర్ మీద ప్రతి ఉద్యోగి జీతంలో రూ 500లు ఏఐటీయూసీ యూనియన్ చందా కట్ చేయడం జరిగిందని, దీనిని తాము ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ఖండిస్తున్నామన్నారు. కార్మికుల అనుమతి లేకుండా వారి జీతం చిట్టి లో యూనియన్ చందా ఎలా రికవరీ చేస్తారని సింగరేణి యాజమాన్యానికి సూటిగా యూనియన్ ప్రశ్నిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ పేరిట రికవరీ చేయటం తగదన్నారు. ఏకపక్షంగా యూనియన్ దగ్గర నుండి కార్మికుల రికవరీ కి సంబంధించిన ఆథరేటైజేషన్, స్టేట్మెంట్ తో సరిచూడకుండా రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైతే (ఆథరేటైజేషన్) రికవరీ కొరకు అనుమతించ లేదో యజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే ఆ మొత్తాన్ని తిరిగి వాపస్ చెల్లించాలని డిమాండ్ చేసారు. ఇండస్ట్రియల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యం పై ఉన్నదని, అలాగే ఏఐటీయూసి యూనియన్ కార్మికులను అయోమాయంకు గురి చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి రాజేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ,ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ కార్యదర్శి సైమన్, బాలు, ఐ మంత్స్ ,వై శంకర్, సకినాల సమ్మయ్య, గోల్కొండ నవీన్, జల్లికిరణ్,ఫిట్ కార్యదర్శిలు , చిలక రాజయ్య, గోపికుమార్ స్వామి,ఎండి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి,శనిగరపు కుమార్, కే, నట్రాజ్, సిహెచ్ సంఘరావు సాగర్, కరుణాకర్, రవి, క్రాంతి, రవీందర్, చందులాల్, ఓం వాసు, లక్ష్మణ రాజు, ఎర్రబల్లీశ్వర్, దుర్గా సింగ్, నరసింహారావు, వేణుగోపాల్, సాంబమూర్తి ,రామస్వామి, ప్రభాకర్, జి ఎఫ్ లెవెన్ బాబు,భాను కమల్, రమాకాంత్, ఏడుకొండలు, గోపాల్, వెంకట్ స్వామి, రఫీ దిన్, రైమా, సాయి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

సర్వే ప్రతినిధులకు ప్రజలు సహకరించాలి

తహాశీల్దార్ స్వాతి బిందు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ స్వాతి బిందు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి సర్వే చేపట్టనున్నారని, సర్వేలో భాగంగా జూలూరుపాడు మండల వ్యాప్తంగా 73 మంది సర్వే ఎన్యూమరేటర్స్ ను నియమించడం జరిగిందన్నారు. 92 ఎన్యూమరేటర్స్ బ్లాక్ లను ఏర్పాటు చేసామని తెలిపారు. సర్వే ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన వివరాలు సేకరించి నమోదు చేస్తారని తెలిపారు. మండల ప్రజలు సర్వే నిర్వహిస్తున్న ప్రతినిధులకు సరైన సమాచారం అందించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సహకరించాలని మండల తహశీల్దార్ స్వాతి బిందు కోరారు.



## అటవీ శాఖకు అందరూ వద్దా?

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** చర్ల మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు బహు గోప్యంగా నిర్వహిస్తున్నారు. తమకు నచ్చిన వారికే సమాచారం ఇస్తూ నియంత పోకడలు పోతున్నారు. మండల పరిధిలో అటవీ శాఖ దాడులు నిర్వహించినప్పుడు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినప్పుడు ఆఖరుకు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాబందు రాకకు కూడా ఫారెస్టు అధికారులు తమకు నచ్చిన తాము మెచ్చిన పాత్రికేయులకే సమాచారం ఇచ్చి తమ పక్షపాత ధోరణిని చెప్పకనే చెబుతున్నారు. మంగళవారం చర్ల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో దాడులు నిర్వహించి పర్మిట్ మాటున అక్రమంగా దాచి ఉంచిన కలపను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమాచారాన్ని కొంతమంది విలేకరులకే అందించడంతో మర్మం ఏమిటని మిగతావారు అంటున్నారు. మండలంలో ఐసిడిఎస్, ఇరిగేషన్, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తమ శాఖలకు సంబంధించి వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమాచారం ఇస్తుండగా అటవీశాఖ అధికారులు మాత్రం సమాచారం తెలపడానికి ఎటువంటి గ్రూపు ఏర్పాటు చేయకపోగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, అటవీశాఖకు అందరూ వద్దా... కొందరే ముద్దా....అని పలువురు పాత్రికేయులు ప్రశ్నిస్తున్నారు.

# ఎస్బిఐ కీలక నిర్ణయం.. కొత్తగా బ్రాంచులు.. పక్కా ప్లాన్‌తో ముందుకు..!

### -తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను మంజూరు

### -పట్టుదలతో బ్యాంకు పెద్దలను ఒప్పించి సాధించిన మందడి ఇజ్రాయిల్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



భారత్‌లో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించడం సహా అనుబంధ సంస్థల కార్యకలాపాల్ని మరింత విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా మరికొన్ని బ్రాంచ్‌లు తెరవనున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగా రిజర్వు బ్యాంకు సహకారంతో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను మంజూరు చేసింది ప్రస్తుతం చాలా వరకు బ్యాంకింగ్ సేవలు డిజిటల్‌గా లభిస్తున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్ సేవల్ని దాదాపు ప్రతి బ్యాంక్ కూడా కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ క్రమంలో.. వారు ఏం కావాలన్నా.. చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ యాప్స్ ద్వారా వారి సేవల్ని పొందుతున్నారు. అత్యవసరమైతే తప్ప బ్యాంకులకు వెళ్లట్లేదు. ఈ క్రమంలోనే దిగ్గజ బ్యాంక్ ఏకంగా మరికొన్ని బ్రాంచుల్ని తెరుస్తామని ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మంజూరు సహకరించిన లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మరియు రివిజినల్ మేనేజర్ లింగస్వామి కి మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### -ఉచిత బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ప్రభుత్వా హామీ అమలు చేయాలి

### -ఆటో, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జెఏసి ఖమ్మం జిల్లా కమిటీ

### -జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):-**

రవాణా రంగ కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులకు జీవన భృతి చెల్లించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జే.ఏసి నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ , భారత న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ) 106(1) రద్దు చేయాలని,ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, టాటా ఏసీ ,క్యాబ్ డ్రైవర్లకు జీవన భృతి నెలకు రూ.4500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగంలో రోడ్డు రవాణా కార్మికులు ఎల్లప్పుడూ ప్రయాణికులను, వస్తువులను వివిధ గమ్యస్థానాలకు రవాణా చేయడానికి 24 గంటలు రోడ్లపై ఉంటారనీ అనేక ప్రమాదాలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను పాటించడం లేదని వివర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగానికి తక్కువగా నిధులు కేటాయించడం వల్ల నిధులు కేటాయించడం నాణ్యతలేని రోడ్లు నిరాృణం చేయడం, లేదా సెంటర్ డివైడర్లను నిర్మాణం చేయడం, లైటింగ్ సరియైన రీతిలో లేకపోవడం ,దూర ప్రాంతానికి వెళ్లే లారీ డ్రైవర్లు కు రెస్టు రూములు ,టాయిలెట్స్ ఏర్పాటు చేయడంలో విఫలం చెందారు, లారీలు ట్రక్కులకు నిలుపుదల కోసం పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు తప్ప ఇతర సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు.( పమాదాలను తగ్గించేందుకు మోటారు వాహన చట్టాన్ని సవరణలు చేస్తున్నామని పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎంవీ యాక్ట్ 2019 తీసుకొచ్చింది.చిన్న చిన్న పొరపాట్లకు కూడా వేలాది రూపాయలు జరిమానాలు వసూలు చేస్తూ డ్రైవర్లకు జైలు శిక్షలు కూడా అమలు చేసేందుకు ఈ చట్టం తీసుకొచ్చామని చెప్తున్నారనీ మొత్తం రవాణా రంగంలోని చిన్న చిన్న యజమానులు ఉండటం డ్రైవర్ కమ్ ఓనర్స్ గా ఉన్నారన్నారు .జీవించే పరిస్థితి లేకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్నది.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం ,చార్జీల పెంపు వంటివి ఈ చట్టం ద్వారా అమలు చేస్తున్నారు, ఒక పక్క కార్పొరేటర్ శక్తుల పోటీని తట్టుకోలేక పోతున్న డ్రైవర్ కమ్ ఓనర్స్ ఈ చట్టం వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ చట్టంలో మార్పులు చేయాలని కోరుతున్నాం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి జీ.ఎస్.టి పరిధిలోకి తీసుకురావాలని,పెంచిన ఇన్స్యూరెన్స్ ,చార్జీలు, పెనాల్టీ లు తగ్గించి రవాణా రంగ కార్మికులకి వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, భారతీయ న్యాయ సహిత చట్టం సెక్షన్ 106(1) రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రం ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ ప్రయాణం కల్పించడాన్నీ స్వాగతిస్తున్నామని ,ఈ నిర్ణయం వల్ల గతంలో ఆటో, టాటా ఏసీలో ప్రయాణించే వారి సంఖ్య పూర్తిగా పడిపోయిందనీ ఫలితంగా ఆటో డ్రైవర్ల పూట గడవడం కష్టంగా మారిందన్నారు.ఉద్యోగం లేక ఉపాధి లేక స్వయం ఉపాధి కింద ఆటో డ్రైవర్ గా పనిచేసుకుంటున్నారని ,ఇప్పుడు వారు తీవ్రంగా నష్టపోతున్నారు ,అందుకని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో ,టాటా ఏసీ,క్యాబ్ డ్రైవర్లకు గీతా, ఇస్తున్నట్లుగా తరహాలో నెలకు రూ. బీడీ కార్మికులకు చేనేత నేతన్నలకు ఇస్తున్న 4500/- జీవనభృతి రవానరంగ కార్మికులకు కూడా ఇవ్వాలని కార్మికులకు అనువైన చోట అడ్డాలు ఏర్పాటు చేయాలని అడ్డగోలుగా రోడ్లపై వెళుతున్న వాహనాల కూడా ఫోటోలు కొట్టడం సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవానరంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న సహారీ యాప్ తెలంగాణలో అమలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో ఆటో, ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఐ .ఎన్.టి.యు.సి నరాల నరేష్, పాల్వంచ కృష్ణ, సి. ఐ .టి.యు సి.జిల్లా ఉపేందర్, ఎస్కే యాసిన్, ఏ . ఐ.టి.యు.సి.పేరాబోయిన మోహన్ రావు, రావుల శ్రీను శ్రీను లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే

### -కుటుంబ యజమాని సర్వేకు సహకరించాలి వివరాలు వెల్లడించాలి

### -పాలేరు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే లో పల్లెలో ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నవంబర్ 6 బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెలో నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.సర్వేలో అధికారులు అడుగుతున్న ఆధారాలు చూయించి సర్వేలో పొందుపరచుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అధికారులు గృహాలను సందర్శించి సర్వే వివరాలు అడిగినప్పుడు సహకరించే వారిగా ఉండాలని తెలియజేశారు.సర్వే అన్ని కులాలు మతాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# సింగరేణిలో గుడి కోడ్ పై ఏ.ఐ.టి.యు.సి యూనియన్ చందా , అయోమయంలో ఉద్యోగులు

### -వ్యతిరేకిస్తున్న సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సింగరేణి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ప్రాంగణంలో ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనల మేరకు బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల జీతం చిట్టిలో సింగరేణి యాజమాన్యం గుడి పేరు మీద ఉన్నటువంటి కోడ్ పై ఉద్యోగి జీతం నుండి 500 రూపాయలు ఏఐటీయూసీ యూనియన్ చందా రికవరీ చేసినట్లుగా మా దృష్టికి వచ్చిందని దీనిని మేము ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ద్వారా ఖండిస్తున్నామని తెలియజేశారు.సింగరేణి యాజమాన్యం యూనియన్ చందా ఉద్యోగి అనుమతితో యూనియన్ చందా కోడ్ తో మాత్రమే రికవరీ చేయాలని ఈ విధంగా టెంపుల్ కమిటీ రికవరీ కోడ్ పై రికవరీ చేయడం సరికాదని దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు , రామారావు జే.వి.ఆర్ ఓసి , ఫిట్ సెక్రటరీ , బాలాజీ కిష్టారం ఓసి , ఫిట్ సెక్రటరీ , పోగుల నాగేశ్వరరావు జె.వి.ఆర్ – సి.హెచ్.పి , ఫిట్ సెక్రటరీ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు ఐవి రెడ్డి , రఘువీర్ , దావూద్ , సందీప్ , రామచందర్ , హరి కుమార్ , రాంబాబు , దాసరి శ్రీనివాస్ , శేఖర్ రెడ్డి , బాలకృష్ణ , శ్రీనివాస చారి , మురళి , లింగమూర్తి , శ్రీనివాసరావు , సాదిక్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 5 :**

మండల పరిధి లింగాల గ్రామంలో మంగళవారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మద్దతు ధర పొందేలా రైతులు తమ ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించాలని వారు కోరారు అందులో భాగంగా దిగుబడి అయిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తేమశాతం లేకుండా చూసుకోవాలని వారు రైతులను కోరారు ఏ గ్రేడ్ (సన్నరకం) క్వింటాకు రూ,2320 కి గాను, కామన్ గ్రేడ్ (దొడ్డు రకం) రూ 2300 కు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేటును నిర్ణయించినట్లు వారు వ్యవసాయ అధికారిణి యం రూపా తెలిపారు అలాగే కాకుండా దళారుల చేతిలో ఏ రైతన్న కూడా మోసపోవద్దని రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పాలెపు కోరారు చెన్నూరు సొసైటీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క రైతన్న కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులను కోరారు ఈ కార్యక్రమంలో చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు వ్యవసాయ అధికారిణి యం రూపా ఎంపీ ఓ శ్రీనివాసరావు సీఈవో దేవరపల్లి మురళీకృష్ణ దేవరపల్లి భాస్కరరావు దేవరపల్లి వెంకటేశ్వరరావు మద్దినేని లోకేశ్వరరా పోట్రు ప్రసాదు గంతోటి వెంకటేశ్వర్లు కోమటి రాంబాబు బీరవల్లి రాము కోటా శ్రీను తంగిపు శివ లింగాల గ్రామ ప్రజలు గ్రామ రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.